Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శుక్రవారం, మార్చి 27, 2026 | సంపుటి - 20 | సంచిక 195 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## తెరుచుకున్న హోర్ముజ్ జలసంధి
### సరుకు రావాణాకు ఇరాన్ అనుమతి




టెహ్రాన్ : భారత్‌తో సహా మిత్ర దేశాలకు హోర్ముజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. హోర్ముజ్ ద్వారా సరుకు రవాణా నౌకల రాకపోకలకు అనుమతి ఇచ్చినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ప్రకటించారు. భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్తాన్‌లకు సరుకు రవాణాకు అనుమతి లభించింది. అబ్బాస్ అరఘ్చి స్పందన గురించి ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ ఒక ప్రకటనలో తెలిపింది.

తరువాయి 2లో

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

## ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు
## ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం

- విద్య, వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం
- సిఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు
- అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు.

తరువాయి 2లో



2లో

### భద్రాచలం అభివృద్ధికి మొత్తం
## రూ.586 కోట్ల నిధులు

మొదటి దశలో రూ.351 కోట్లతో పనులు ప్రారంభం
నేటు కళ్యాణోత్సవానికి హాజరవుతున్న సిఎం రేవంత్
ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

### ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో
## ఇంటిగ్రేటెడ్ భూభారతి



- సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు.. అంతా ఒకే గొడుగు కిందకు
- ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం
- ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### శాసనసభ్యులకు
## క్రీడా పోటీలు

**28 29 తేదీల్లో రెండ్రోజుల పాటు నిర్వహణ**
**మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి వెల్లడి**

హైదరాబాద్ : రాష్ట్రంలో విద్యార్థులు యువకులు అన్ని వర్గాలకు క్రీడల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా శాసన సభ్యుల క్రీడోత్సవాలు నిర్వహించబోతున్నామని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి లు తెలిపారు. ఈనెల 28 29 తేదీల్లో జరగబోయే శాసనసభ్యులు శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలు మొదటి ఎడిషన్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 నిర్వహణ సన్నాహక సమావేశం అసెంబ్లీలోని కమిటీ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనునిత్యం రాజకీయాల్లో బిజీ ఉండే శాసన సభ్యులు శాసనమండలి సభ్యులకు ఈ క్రీడా పోటీలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని

## అమరావతి తీర్మానం ఓ డ్రామా



**ప్రజలను మభ్య పెట్టే ఎత్తుగడ**
**రైతులను నిండా ముంచి మభ్య పెట్టారు**
**అవినీతి నుంచి ప్రజల దృష్టి మళ్లించే యత్నం**
**అసెంబ్లీ తీర్మానం సరే..మండలిలో ఎందుకు చేయడం లేదు**
**మీడియా సమావేశంలో తీవ్ర విమర్శలు చేసిన వైసిపి నేత సజ్జల**

అమరావతి : అమరావతి కోసం అసెంబ్లీలో తీర్మానం అన్నది చంద్రబాబు డ్రామా అని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. ఇది ప్రజలను మభ్యపెట్టడానికి చేస్తున్న ఎత్తుగడ అని సజ్జల ధ్వజమెత్తారు. అమరావతి కోసం అసెంబ్లీలో చంద్రబాబు తీర్మానం పెట్టడంపై సజ్జల అనేక ప్రశ్నలు సంధించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమరావతి పేరిట అవినీతి నుంచి, రైతులకు పరిష్కారం కాని

2లో

### బస్సు ప్రమాద ఘటనపై
## రేవంత్ దిగ్భ్రాంతి

**మృతులు కుటుంబాలకు సంతాపం..**
**కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ దిగ్భ్రాంతి**

హైదరాబాద్ : మార్కాపురం జిల్లా రాయవరం రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనలో 13 మంది మృతిచెందడం, 20 మందికి తీవ్రగాయాలు కావడంపై సీఎం రేవంత్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి ట్వీట్ చేశారు. నిర్మల్ నుంచి నెల్లూరు వైపు బస్సు వెళుతున్న నేపథ్యంలో మృతి చెందిన, గాయపడిన వారి వివరాలను తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు.

2లో

### మార్కాపురం వద్ద
## ఘోర బస్సు ప్రమాదం

టిప్పర్‌ను ఢీకొని మంటల్లో దగ్ధం
13మంది ప్రయాణికుల మృతి
పలువురికి తీవ్ర గాయాలు



మార్కాపురం : మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్ లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

2లో



## మార్కాపురం ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి

**బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటన**
**మృతుల కుటుంబాలకు 2లక్షలు, క్షతగాత్రులకు 5వేల పరిహారం**
**మార్కాపురం మృతులకు కేబినేట్ సంతాపం**
**మృతుల కుటుంబాలకు 5లక్షల చొప్పన పరిహారం**
**క్షగాత్రులకు 2 లక్షల పరిహారం ఇవ్వాలని నిర్ణయం**

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం సమీపంలో జరిగిన ప్రమాదం అత్యంత విషాదకరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు

తరువాయి 2లో



## ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

- రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ తీర్మానం
- కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని నిర్ణయం
- 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటు
- వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజులు
- ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

అమరావతి : రాజధాని అమరావతి అంశంపై ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ, దానికి పూర్తిస్థాయిలో చట్టబద్ధత కల్పించేలా మంత్రివర్గం కీలక తీర్మానం చేసింది. గత కొంతకాలంగా సాగుతున్న న్యాయ, పరిపాలన పరమైన చిక్కులను తొలగించి, అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, పాలనపరమైన అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5ను సవరించాల్సిందిగా మంత్రివర్గం తీర్మానం చేసింది. కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా నీరుకొండలో ఎస్ఆర్ఎం వర్సిటీ, 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అలాగే రాష్ట్రంలో 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజుల కేటాయింపులపై చర్చించారు.

2లో

## తెరుచుకున్న హోర్ముజ్ జలసంధి

హోర్ముజ్ జలసంధిని తెరవాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ అభ్యర్థించారు. దీని నేపథ్యంలోనే ఇరాన్ ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం. మధ్యప్రాచ్యంలో యుద్ధాన్ని ముగించాలని గుటెర్రెస్ అమెరికా, ఇజ్రాయిల్‌లను కోరారు. 'హోర్ముజ్ జలసంధిని మూసివేయడం చమురు, గ్యాస్ రవాణాను స్తంభింపజేస్తోంది. ఈ ప్రాంతంలో, వెలుపల పౌరులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు, అభద్రతతో జీవిస్తున్నారు. సంఘర్షణ పరిణామాలను తగ్గించడానికి పోరాటాన్ని ముగించడమే సరైన నిర్ణయం' అని గుటెర్రెస్ ఒక ప్రకటనలో రాశారు.

## భద్రాచలం అభివృద్ధికి మొత్తం రూ.586 కోట్ల నిధులు

భద్రాచలం : శ్రీ రాముడు నడయాడిన భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొదటి దశలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు తెలంగాణ సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మొత్తం రూ.586 కోట్లతో రామాలయంతో పాటు భద్రాచలం పట్టణాభివృద్ధిని మూడు దశల్లో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని మిథిలా కళ్యాణ మండపం వేదికగా స్వామివారి కళ్యాణం జరుగుతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. శ్రీసీతారామచంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని తెలిపారు. అందుకు శుక్రవారం భద్రాచలానికి సీఎం రేవంత్ వస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల తరపున ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దేవాలయం అధికారులు, సిబ్బందికి మంత్రి తుమ్మల దిశా నిర్దేశర చేశారు.

## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

హైదరాబాద్ : తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్- డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అలాగే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి భూభారతి పోర్టల్‌ను కూడా తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్?వసాయ భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.తద్వారా రాష్ట్రంలో భూవివాదాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నాకూడా ప్రజా కోణంలోనే ఉంటుందన్నారు. ఒక క్లిక్ తో రైతులకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా చాలా సులువుగా, సులభతరంగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావలసిన సమాచారం లభిస్తుందన్నారు. అదేవిధంగా ఈ పోర్టల్‌లో ప్రధానంగా సమాచారం సేవలు, సర్వే సేవలు, కరెక్షన్ సేవలు, అప్పీల్ సేవలు, రిజిస్ట్రేషన్ సేవలతోపాటు సిటిజన్ డాష్ బోర్డు సేవలకు సంబంధించి మైల్యాండ్ పోర్ట్‌ఫోలియో, నాలా ఆర్డర్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వివరాలు, ఫీడ్‌బ్యాక్, సంబంధిత అధికారుల వివరాలు, ఆర్వోఆర్, భూధార్ నెంబర్, దరఖాస్తు వివరాలు, మ్యూటేషన్, ఈసీ, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వేనెంబర్‌కు మ్యాప్, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, పాస్ బుక్ కరెక్షన్, వంటి పూర్తి సమాచారం, సేవలు లభించేలా మూడు విభాగాలను అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్ ను పూర్తి స్దాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర భూసేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి ఆ పక్రియ పూర్తయ్యేవరకు ప్రతి స్టేజ్ లో దాని వివరాలను తెలియజేస్తూ ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఖాతాదారునికి సమాచారం కూడా అందుతుందన్నారు. ధరణి పోర్టల్‌లో 36 మాడ్యూల్స్ ఉండగా భూభారతి పోర్టల్‌లో ఒకే ఛాప్టర్ కింద తీసుకువచ్చామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎన్ఐసి అధికారులు పాల్గొన్నారు.

## శాసనసభ్యులకు క్రీడా పోటీలు

ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని క్రీడల పట్ల అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించబోతున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పోటీలు మొట్టమొదటి సారిగా నిర్వహించబోతున్నామని, పార్టీలబేధ భావాలు పక్కనపెట్టి శాసనసభ్యులు అందరూ ఈ క్రీడల్లో పాల్గొన్న పోతున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి వయసుల వారికి క్రీడల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ఇందుకోసం శాసనసభ సచివాలయము తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మరియు రాష్ట్ర సాంస్కృతిక శాఖ తోపాటు వివిధ శాఖల సమన్వయంతో శాసనసభ్యులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనమండలి విప్ అద్దంకి దయాకర్ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ యశస్విని రెడ్డి , పాల్వాయి హరీష్ రావు, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ రావు భాను ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి శాసనమండలి కార్యదర్శి నరసింహచార్యులు శాసనసభ కార్యదర్శి ఆర్ తిరుపతి వివిధ క్రీడా వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటి ఎడిషన్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 ప్రారంభ వేడుకలు ఎల్బీ స్టేడియంలో 28వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమవుతాయని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తోపాటు ఉభయ సభల వివిధ పక్ష నేతలు విప్ లు అన్ని పార్టీల శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు.త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

## మార్కాపురం వద్ద ఘోర బస్సు ప్రమాదం

ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మృతుల వివరాలు.. సీహెచ్ మనోజ్‌కుమార్ (18), వింజమూరు, సీహెచ్ సుజాత (45), వింజమూరు, సీహెచ్ మేఘన (19), వింజమూరు, టి. నరేంద్ర (25), నల్లగొండ్ల, టి. చందన (21), నల్లగొండ్ల, టి. చందు (6), నల్లగొండ్ల , కె. ప్రకాశ్ (17), అయ్యవారిపల్లె, కె.అయ్యన్న (18), (ఎర్రబొట్లపల్లె) వి. గురవయ్య (60), చింతగుంట్ల, కె.అబ్రహం (42), చోడవరం, పి.మహేంద్రరెడ్డి (17), చోడవరం రామచంద్ర ప్రవీణ్ (21), చోడవరం, ఎ.సౌజన్య (22), పెదారికట్ల ఉన్నారు. ఈ ప్రమాదంపై సీఎం చంద్రబాబు,ప్రధాని మోడీ, మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణలోనినిర్మల్ నుంచి నెల్లూరుకు ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. బస్సు ప్రమాదంపై మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు.

## ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

ఖనిజ లీజుల కేటాయింపులో ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50శాతం రాయితీ ఇవ్వనున్నారు. కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ పోస్టుల మంజూరుకు ఆమోదం ఇచ్చింది.2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసింది. జలవనరుల శాఖలో వివిధ ప్రాజెక్టుల ఆధునికీకరణ, మరమ్మతులకు పరిపాలన అనుమతులు ఇచ్చారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నది. ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. కొత్త రాజధానిగా సీఆర్డీఏ చట్టం పరిధిలోని అమరావతి పేరు చేర్చాలని క్యాబినెట్ తీర్మానించింది. 28న అసెంబ్లీలో 4 గంటలపాటు చర్చించి తీర్మానించాలని నిర్ణయించింది. రాజధాని చరిత్రను ప్రజలకు తెలియ జేయాలని సీఎం చంద్రబాబు క్యాబినెట్‌కు సూచించారు. క్యాబినెట్ సమావేశంలో భాగంగా విద్యుత్ వ్యవస్థపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 5 నుంచి 14 లోపు ప్రతి నియోజకవర్గంలో 2 వేల చొప్పున సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. పీఎం కుసుమ్ ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థల్ని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికత అందిపుచ్చుకుంటూ సంస్కరణలు తీసుకొస్తూ విద్యుత్‌శాఖ ముందుకెళ్లాలని సూచించారు. ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోంది. కేంద్ర సాయం అప్పులు, వడ్డీలు కట్టేందుకే సరిపోతోంది. క్లిష్టపరిస్థితుల్లోనూ సంక్షేమం అందిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్ర పథకాలను ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నాం. ఈ పార్లమెంట్ భేటీలోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు పెడతారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## మార్కాపురం ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి

ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి అందిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ మేరకు పీఎంఓ కార్యాలయం ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, ప్రకాశం జిల్లాలోని మార్కాపురం మండలం రాయవరం సమీపంలో ప్రయాణికులతో వెళ్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును టిప్పర్ ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనలో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రానికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రమాదంపై స్పందిస్తూ, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించింది. జిల్లా కలెక్టర్, ఎస్పీ స్వయంగా పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ కేబినెట్ భేటీలో చర్చించారు. మృతుల కుటుంబాలకు మంత్రివర్గం ప్రగాఢ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా బస్సు ప్రమాద బాధితులకు ఏపీ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించాలని మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. బస్సు ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్కాపురం మండలం రాయవరం సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 14 మంది సజీవ దహనం అయ్యారు. ప్రైవేటు బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 14 మంది చనిపోగా.. 21 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రులకు తరలించారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## అమరావతి తీర్మానం ఓ డ్రామా

అంశాల నుంచి పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. అమరావతి కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? , ఎవరు అభ్యంతరం చెప్పారు, ఎవరు అడ్డంకులు చెప్పారన్న దానికి చంద్రబాబు వివరణ ఇవ్వాలన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి, అంతా చేసేశానని చంద్రబాబు చెప్పుకోవాలని అనుకుంటున్నారు. అసెంబ్లీతో పాటు, మండలిని కూడా సమావేశపరచాలి కదా?, కానీ, అమరావతి లో చంద్రబాబు అవినీతి, వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నిస్తారనే మండలిని పిలవటం లేదా అని నిలదీసారు. శాశ్వత రాజధానిని నిర్మించి, ప్రజలకు వేగంగా అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచన చంద్రబాబు ఎప్పుడూ చేయలేదు, అలాకాకుండా రాజధాని అంశాన్ని శాశ్వత కామధేనువుగా మార్చాడు, అమరావతిలో చంద్రబాబు అవినీతి యజ్ఞం చేస్తున్నారు' అని సజ్జల మండిపడ్డారు. ఃజధాని విషయంలో చంద్రబాబుకు ఆచరాణాత్మక ధోరణి ఇప్పటికీ లేదు. వైఎస్సార్‌సీపీ అభివృద్ధి వికేంద్రీకరణలో అమరావతికీ స్థానం ఉంది, అయితే ఇదంతా గతంలో జరిగిన పరిణామాలు. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వచ్చారు, వచ్చాక కూడా ఏమీ చేయడం లేదు. చంద్రబాబు ఊహాజనిత రాజధాని, దానికయ్యే ఖర్చు ఎంత అవుతుంది అన్నదానిపై మేం ప్రశ్నలు వేశాం. అంతే తప్ప అమరావతి ప్రాంతానికి ఎప్పుడూ జగన్ వ్యతిరేకం కాదు. అందుకనే 2019లో అధికారంలోకి రాకముందే జగన్ ఇక్కడ ఇల్లు కట్టుకున్నారు. అమరావతి ప్రాంతానికి వైఎస్సార్‌సీపీ ఆ రోజూకాని, ఈ రోజుకాని ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. మేం అభ్యంతరం వ్యక్తం చేసేది అవినీతి మీద, దోపిడీ మీద. రైతుల సమస్యలను ఇప్పటికీ పరిష్కరించలేదు. పిల్లల పెళ్లిళ్లు కూడా రైతులు చేయలేకపోతున్నారు. చంద్రబాబు ప్రణాళిక ప్రకారం కనీస మౌలిక సదుపాయాల కోసం రూ.2 లక్షల కోట్లు కావాలి. 2014-19లో ఐదేళ్లలో ఖర్చు చేసింది రూ.5వేల కోట్లే. ఇప్పుడు కూడా చేసింది ఏమీ లేదు. ఇప్పుడు చదరపు అడుగుకు రూ.19వేల వరకూ పెంచారు. అమరావతిలో పాత బిల్డింగులు కాక, ఈ రెండేళ్లలో కొత్తగా కట్టారా?, మళ్లీ డిజైన్ల పేరిట రూ.400 కోట్లు ఖర్చుచేస్తున్నారు. 2018లో టెండర్లు ఖరారై, పనులు ప్రాంభమైన వాటికి కూడా మళ్లీ టెండర్లు పిలిచారు. కాంట్రాక్టర్లతో గూడు పుఠానీ చేశారు. అందరికీ 4శాతం కంటే ఎక్కువ టెండర్లు ఖర్చు పెట్టారు. చంద్రబాబు తీరును చూసి, అమరావతి పేరిట చేసిన దోపిడీని చూసి రాష్ట్రం భయపడతోంది. చంద్రబాబు సృష్టించిన అవినీతి ఊబిలో రాష్ట్రం ఎక్కడకు పోతుందో తెలియడంలేదు. ప్రజల సొమ్ము, రాష్ట్ర వనరులను పీల్చి పిప్పిచేస్తున్నారు. ప్రజల భవిష్యత్తును, రాష్ట్ర భవిష్యత్తును చీకట్లో పెడుతున్నారు. అమరావతి గురించి ఆర్టీఐ కింద ప్రశ్నలు వేసినా సమాచారం ఇవ్వడంలేదు. అమరావతి పనుల్లో ఎక్కడా పారదర్శకత లేదు. ఈ విడతలో రూ.9వేలకోట్లు తెచ్చి, రూ.5వేల కోట్లు మొబలైజేషన్ అడ్వాన్స్‌లు ఇచ్చారు. సుమారు 47వేల కోట్లకు శాంక్షన్లు ఇచ్చారు. దీనిపై ఎవరైనా ప్రశ్నిస్తే.. అమరావతికి వ్యతిరేకం అని ముద్ర వేస్తున్నారు. ఃజధాని ప్రాంతానికి కనెక్టివిటీకోసం ఏమైనా చేశారా?, ఇప్పటికీ కరకట్ట రోడ్డే కదా గతి. వచ్చినా వెస్ట్రన్ బైపాస్ కూడా పూర్తిచేసింది వైఎస్సార్‌సీపీ హయాంలోనే కదా. పనులు ఏమీ చేయకపోయినా, ప్రజలను నిరంతరం భ్రమల్లో పెట్టాలన్నదే చంద్రబాబు ప్లాన్. మొదటి రోజు నుంచి ఇప్పటివరకూ అమరావతి విషయంలో వివరాలు ప్రభుత్వం బయటపెట్టగలదా?, మొదటి విడత భూములు తీసుకున్న రైతులకే ఏమీ చేయలేదు. కాని, రెండో విడత అంటూ మళ్లీ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అమరావతిలో జోరుగా జరుగుతున్న పనులు కేవలం చంద్రబాబు ఇల్లు మాత్రమే. అమరావతి పేరుమీ అప్పులు తెస్తున్నారు, మొబలైజేషన్ అడ్వాన్స్‌లు ఇస్తున్నారు, కమిషన్లు కొట్టేస్తున్నారు. రైతులకు ఇచ్చిన ప్లాట్లను ఎందుకు అభివృద్ధి చేయడం లేదు?, దీనికి ఎవరు అడ్డుపడ్డారు. చెరువుల్లో కూడా రైతులకు ప్లాట్లు ఇచ్చి వారిని నట్టేటా ముంచారు. ఎవరైనా దీన్ని ప్రశ్నిస్తే.. మళ్లీ వారిమీద ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబుకు ఇన్‌కంట్యాక్స్ నోటీసులు అమరావతి పనుల కమిషన్లకు సంబంధించే వచ్చాయి. రూ. 2వేల కోట్ల అవినీతిపై ఆరోజు ఇన్‌కంట్యాక్స్ నోటీసులు వచ్చాయి. చంద్రబాబు పీఏ శ్రీనివాస్‌కు కమిషన్లు, లంచాలు వెళ్లాయని ఆ నోటీసుల్లో ఉంది. ఈ నోటీసులపై విచారణ ఆగిపోయింది. అమరావతిలో చంద్రబాబు అవినీతికి నిదర్శనానికి ఈ నోటీసులే. అమరావతి నిర్మాణాలు, అంచనాలు, అప్పులు చూస్తే ప్రజల గుండెలు అదిరిపోతున్నాయి. సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అంటూనే అప్పులు చేస్తున్నారు. అమరావతిలో చంద్రబాబు. కట్టాలనుకుంటున్న భవనాల నిర్వహణ ఖర్చులు వింటేనే ప్రజలకు భయం వేస్తోంది. ఆచరాణాత్మకంగా, వాస్తవిక దృక్పథంతో చంద్రబాబు ఆలోచన లేదు. పనులు కన్నా, భ్రమలను కలిగించడమే చంద్రబాబు ఉద్దేశం. చంద్రబాబు గతంలో చెప్పిన హైపర్ లూప్ ఏమయ్యింది?, అమరావతిలో ఒలింపిక్స్ ఏమయ్యాయి?' అని సజ్జల ప్రశ్నించారు. అమరావతి పేరుతో రైతుల సమస్యల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అమరావతి కోసం అసెంబ్లీలో తీర్మానం అన్నది చంద్రబాబు డ్రామా అని విమర్శించారు. అందుకే 2019 లో అధికారంలోకి రాకముందే మాజీ సిఎం వైసిపి జగన్ మోహన్ రెడ్డి ఇక్కడ ఇల్లు కట్టుకున్నారని తెలియజేశారు. అమరావతి కోసం తీర్మానం చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? అని ప్రశ్నించారు. అసెంబ్లీతో పాటు, మండలిని కూడా సమావేశపరచాలని కదా? అని అన్నారు. రాజధాని పేరుతో చంద్రబాబు చేస్తున్న దోపిడీపైనే వైసిపి అభ్యంతరం చెప్పింది అని అన్నారు. ప్రజల్ని మభ్య పెట్టడానికి ప్రభుత్వం చేస్తున్న ఎత్తుగడ అని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు.

## బస్సు ప్రమాద ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

ఏపీ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించాలని ఆజ్ఞాపించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ సీఎస్ సాయిప్రసాద్‌తో ఆయన మాట్లాడారు. ప్రమాదం గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్సు ప్రమాదంపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని, ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం వద్ద తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 13 మంది సజీవ దహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, ÷ర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## అమెరికాను ఎదుర్కొనేలా ఇరాన్ ఎత్తులు

### ఖర్గ్ ఐలాండ్‌లో బారగీ మందుపాతరలు

టెహ్రాన్,మార్చి26 : ఇరాన్‌కు అత్యంత కీలకమైన ఖర్గ్ ఐలాండ్ ను స్వాధీనం చేసుకునే ఉద్దేశంతో పర్షియన్ గల్ఫ్‌లో అమెరికా తన బలగాలను మోహరిస్తోందని వార్తలు వస్తున్న ఈనేపథ్యంలో ఖర్గ్‌ను రక్షించుకునేందుకు ఇరాన్ సిద్ధమైంది. ఇందుకోసం అమెరికా దళాలను అక్కడ అడుగుపెట్టనీయకుండా ఇరాన్ భారీగా మందుపాతరలు అమర్చినట్లు సమాచారం. వాటితో విధ్వంసకర ఉచ్చులు పన్నుతోందని తెలుస్తోంది. అంతేకాకుండా అక్కడికి భారీగా బలగాలను కూడా తరలిస్తున్నట్లు అంతర్జాతీయ వార్తా కథనం వెల్లడించింది. హర్మూజ్ జలసంధిని తెరిపించేలా ఒత్తిడి తెచ్చేందుకు ఖర్గ్‌ను ఓ సాధనంగా వాడాలని ట్రంప్ యంత్రాంగం యోచిస్తోంది. పశ్చిమాసియా ప్రాంతంలోని ఓ దేశం సహకారంతో ద్వీపాలను ఆక్రమించు కోవాలని మా శత్రువులు సన్నాహాలు చేస్తున్నారన్న నిఘా సమాచారం ఉంది. శత్రువుల కదలికలను మేం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. శత్రువు ఒక్క అడుగు ముందుకువేసినా.. పశ్చిమాసియాలోని ఆ దేశంలోని కీలక మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఎడతెగని దాడులు చేస్తాం అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఎంబీ ఘలిబాఫ్ ఇప్పటికే హెచ్చరికలు చేశారు. అమెరికా సైనికులు, కమాండర్ల ఆచూకీ చెప్పండంటూ పశ్చిమాసియా దేశాలకు ఇరాన్ (ఎసజీని) విజ్ఞప్తి చేసింది. అమెరికా స్థావరాలపై తాము దాడులు చేస్తుండటంతో అక్కడున్న యూఎస్ సైనికులు ఇతర ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతున్నారని ఇరాన్ వెల్లడించింది. పశ్చిమాసియా దేశాల ప్రజలు వారి ఆచూకీని వెల్లడించాలని కోరుతున్నాం. అలాగే మీ భద్రత కోసం వారిని బహిష్కరించండని అడిగింది. తమ దాడుల్లో దెబ్బతిన్న అమెరికా స్థావరాలు నిర్జన ప్రాంతాలుగా మారాయని పేర్కొంది. 13 సైనిక స్థావరాలు దెబ్బతిన్నాయని వెల్లడించింది. భూతల దాడుల వార్తల నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ సైన్యాన్ని ఇరాన్ హెచ్చరించింది. నెతన్యాహు, ట్రంప్ చేస్తోన్న మోసానికి మీ పిల్లలను బలిచేయకండంటూ హెచ్చరించింది.

## పంటపొలాల్లోనే ఏనుగుల తిష్ట

### ఆందోళనలో రైతులు

చిత్తూరు,మార్చి26 : చంద్రగిరి మండలం, ఎగువ కూచివారిపల్లె పంట పొలాల్లో పగలు కూడా ఏనుగులు తిష్ట వేస్తున్నాయి. దీంతో రైతులు విలవిలలాడిపోతున్నారు. కొన్ని రోజులుగా ఏనుగుల మంద గ్రామంలోని పంట పొలాలపై పడి బీభత్సం సృష్టిస్తోంది. సాధారణంగా రాత్రి వేళల్లో వచ్చే ఏనుగులు, ఇప్పుడు ఏకంగా పట్టపగలే పొలాల్లో తిష్టవేస్తుండటంతో రైతులు ప్రాణభయంతో వణికిపోతున్నారు. బుధవారం ఎగువ కూచువారి పల్లె రైతుల పొలాల్లో ఏనుగులు మామిడి తోటలు, ఇతర పంటలను తొక్కి వేయడమే కాకుండా, చెట్ల కొమ్మలను విరిచివేసి భారీ నష్టాన్ని కలిగించాయి. సాగునీటి పైపులను, మోటార్లను సైతం ధ్వంసం చేస్తున్నాయి. అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఏనుగులను అడవిలోకి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. పంట నష్టపోయిన తమకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## బస్సుప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి

### ప్రమాదంపై అధికారులతో ఆరా

### క్షతగాత్రులకు మెరుగైన సేవలకు ఆదేశం

అమరావతి,మార్చి26 : ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై మంత్రులు అనిత, జనార్ధన్ రెడ్డితో పాటు పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ, కలెక్టర్‌తో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రమాదం జరిగిన తీరుపై ప్రాథమిక సమాచారాన్ని ముఖ్యమంత్రికి జిల్లా ఎస్పీ, కలెక్టర్ వివరించారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 35 మంది ప్రయాణికులు ఉన్నారని సీఎంకు తెలిపారు. ఈ దుర్ఘటనలో 13 మంది చనిపోయారని, 22 మంది గాయపడి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు చెప్పారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని ముఖ్యమంత్రికి వివరించారు. హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ఈ బస్సు జగిత్యాల నుంచి వస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# దావోస్ పర్యటనలో రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు

## విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన శ్రీధర్ బాబు

హైదరాబాద్,మార్చి26 : దావోస్ పెట్టుబడులు, ఎంవోయూలపై శాసనసభలో విపక్ష సభ్యులు చేసిన విమర్శలను మంత్రి శ్రీధర్‌బాబు తిప్పికొట్టారు. దావోస్ పర్యటనల్లో తెలంగాణకు రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. పెట్టుబడిదారులతో ప్రభుత్వం 44 ఎంవోయూలు కుదుర్చుకుందని వెల్లడించారు. ఈ ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. దావోస్ పర్యటనల్లో 44 ఎంవోయూలు ప్రభుత్వం కుదుర్చుకుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రానికి రూ. 2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని అన్నారు. అసెంబ్లీలో దావోస్ పెట్టుబడులపై శ్రీధర్ బాబు మాట్లాడారు. పెట్టుబడులతో 68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు వస్తాయని, 2024 దావోస్ లో 18 ఎంవొయూలు.. రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలియజేశారు. రూ.81,800 కోట్ల పెట్టుబడులతో 6 కంపెనీలకు భూముల కేటాయింపు జరిగిందని, భూముల కేటాయింపుతో ప్రభుత్వానికి రూ.1,540 కోట్ల ఆదాయం కేటాయించామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మరో 3 కంపెనీలకు రూ.30 వేల కోట్ల పెట్టుబడుల కోసం భూముల గుర్తింపు చర్యలు చేశామని, నిజామాబాద్ ఐటీ టవర్ లో 11 కంపెనీలు కార్యకలాపాలు జరిగాయని అన్నారు. నిజామాబాద్ లో 681 సీట్ల సామర్థ్యంతో ఐటి టవర్ నిర్మించామని, నిజామాబాద్ ఐటీ టవర్ లో ప్రస్తుతం 276 మంది ఉద్యోగాలు పనిచేస్తున్నారని అన్నారు. పెట్టుబడుల ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని, పరిశ్రమల ఏర్పాటు వల్ల రాష్ట్రానికి బహుళ ప్రయోజనాలు, ఉపాధి లభిస్తుందని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# జిఎస్‌టి సవరణ బిల్లుకు సభ ఆమోదం

## అధికారుల హోదాల పునర్వ్యవస్థీకరించిన ప్రభుత్వం

హైదరాబాద్,మార్చి26 : తెలంగాణ శాసనసభలో వస్తు సేవల పన్ను జిఎస్‌టి చట్ట సవరణ బిల్లుకు ఆమోదం లభించింది. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లుపై విస్తృత చర్చ జరిగిన అనంతరం, సభ ఏకగ్రీవంగా దీనిని ఆమోదించింది. ప్రధానంగా పన్నుల విభాగంలోని ఉన్నతాధికారుల హోదాలను పునర్వ్యవస్థీకరించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ మార్పులను తీసుకువచ్చింది. ప్రస్తుతం ఉన్న 'సేల్స్ టాక్స్ కమిషనర్' పోస్టు పేరును ఇకపై 'చీఫ్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్'గా మార్చారు. అలాగే.. అదనపు కమిషనర్ (గ్రేడ్-1) హోదాను 'స్టేట్ టాక్స్ కమిషనర్'గా మారుస్తూ చట్ట సవరణ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలలోని ఉన్నతాధికారుల హోదాలతో తెలంగాణ అధికారుల హోదాలను సమన్వయం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఈ మార్పుల వల్ల రాష్ట్రానికి ఎలాంటి ఆర్థిక భారం గానీ, నష్టం గానీ ఉండదని స్పష్టం చేశారు. కేవలం పరిపాలనాపరమైన సౌలభ్యం, మెరుగైన కమ్యూనికేషన్ , సమన్వయం కోసమే ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అధికారుల హోదాల్లో మార్పులు చేయడం ద్వారా జీఎస్టీ అమలులో ఎదురయ్యే టెక్నాలజీ పరమైన ఇబ్బందులను అధిగమించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రి వివరణతో సంతృప్తి చెందిన సభ, చివరగా బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# మార్కాపురం బస్సు ఘటనపై

## మంత్రి పొంగులేటి విచారం


హైదరాబాద్,మార్చి26 : ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లా పరకాల క్వారీ సమీపంలో టిప్పర్‌ను ఢీకొని జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరం అని పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ప్రమాదంలో బస్సు అగ్నికి ఆహుతి కావడంతో పలువురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం, మరికొందరు తీవ్రంగా గాయపడటం మనసును తీవ్రంగా కలచివేసింది. విషాద ఘటనలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. బాధిత కుటుంబాలకు ధైర్యం చేకూరాలని ప్రార్థిస్తున్నాను. గాయపడిన వారికి అత్యవసర మెరుగైన వైద్యం అందించేందుకు ఏపీ ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

# సిఎంతో సామాజిక కార్యకర్త నిఖిల్ డే బృందం భేటీ

హైదరాబాద్,మార్చి26 : తెలంగాణ శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ప్రముఖ సామాజిక కార్యకర్త నిఖిల్ డే బృందం కలిసింది. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను నిఖిల్ డే ప్రశంసించారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో చేపడుతున్న ప్రజా వాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయికి తీసుకెళ్ళేందుకు ఈ భేటీలో సమాలోచనలు జరిగాయి. అందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాజస్థాన్ ప్రభుత్వం చేపడుతున్న జన్ సూచన పోర్టల్ తరహాలో తెలంగాణ లోనూ 'ప్రజా సూచన పోర్టల్ ' ఏర్పాటు చేయాలని చర్చ జరిగింది. వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలకు సంబంధించిన వివరాలను ఒకే చోటఈ పోర్టల్ లో అందుబాటులో ఉంచుతారు. ఐటీ శాఖ ద్వారా ఈ పోర్టల్ ను అభివృద్ధి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ గిగ్ వర్కర్స్ బిల్ ను నిఖిల్ డే ప్రశంసించారు. ఈ బిల్ దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

## పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాలకు వివరించే ఛాన్స్



న్యూఢిల్లీ,మార్చి26(ఆర్ఎన్ఎ): పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభంపై కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు, గ్యాస్‌పై విపరీతంగా వదంతులు వ్యాపిస్తున్నాయి. మధ్యప్రాచ్యం యుద్ధం కొనసాగితే.. ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై మోడీ దిశానిర్దేశర చేయనున్నారు. గత నెల 28 నుంచి పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా లీ ఖమేనీ హతమయ్యాడు. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని ఇంధన, గ్యాస్ క్షేత్రాలపై క్షిపణులతో విరుచుకుపడింది. అంతేకాకుండా హార్ముజ్ జలసంధిని కూడా మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఇప్పటికే ఆయా దేశాల్లో అత్యవసర పరిస్థితులు అమలు అవుతున్నాయి. అలాగే భారత్‌లో కూడా కరోనా కాలం నాటి లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయంటూ పుకార్లు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ఆరోగ్యశ్రీపై అబద్ధాలు చెప్పే ప్రయత్నం

## మైక్ కట్ చేయడం ద్వారా నిజాలు దాచారు

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,మార్చి26 : రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేం దుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడు తోందన్నారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.32 కోట్లు ఖర్చయ్యేవి. 2023 నాటికి ఇది రూ.68 కోట్లకు చేరుకుంది. కానీ.. ప్రభుత్వం రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతోంది. జనాభా పెరుగుదల, వైద్య ఖర్చుల పెరుగుదల దృష్ట్యా ఈ పెంపు సహజం, ఇందులో కాంగ్రెస్ కొత్తగా సాధించిన ఘనతేమీ లేదు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, పనులు చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ ఆస్పత్రులన్నీ పూర్తై ప్రజలకు మెరుగైన సేవలు అందేవి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చింది' అని అన్నారు.

# రాష్ట్రంలో ఇంధన కొరత లేదు

## ప్రజలు ఆందోళనకు గురి కావద్దు

## పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్,మార్చి26 : రాష్ట్రంలో ఇంధన నిల్వలు ఉన్నాయని.. దీనిపై ఆందోళన అవసరం లేదని ప్రజలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. బుధవారం 2,123 ట్యాంకర్స్ పెట్రోల్ సరఫరా చేశామన్నారు. అలాగే 10,799 లీటర్లు సరఫరా చేశారని వివరించారు. యావరేజ్‌గా 5,883 లీటర్ల పెట్రోల్ వినియోగం ఉంటే.. బుధవారం ఒక్క రోజే 84 శాతం అధికంగా పెట్రోల్ సరఫరా చేశారని చెప్పారు. 22,127 కిలో లీటర్ల డీజిల్ ఆయిల్ కంపెనీలు సరఫరా చేశాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ 596 అవుట్ లెట్స్ ఉన్నాయని అన్నారు. ప్రతీ బంక్‌లో పౌరసరఫర, సివిల్ సప్లై, రెవెన్యూ, పోలీస్, లీగల్ మెట్రాలజీ అధికారుల బృందం పరిశీలన చేస్తుందని తెలిపారు. బుధవారం కంటే.. గురువారం పెట్రోల్ బంకుల వద్ద రద్దీ తగ్గిందన్నారు. రాష్ట్రంలో గృహ వినియోగంలో 1,28,24,087 ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయని.. ప్రతీ రోజు 2,20,000 గ్యాస్ బుకింగ్స్ జరుగుతున్నాయని పేర్కొన్నారు. బుధవారం ఒక్క రోజే 2,19,980 సిలిండర్లు సరఫరా చేశామన్నారు. వినియోగదారులు అధికంగా బుకింగ్స్ చేయడం వల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతుందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు. అలాగే 1,03,275 పైప్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. 2,78,418 క్యూబిక్ మీటర్లు సరఫరా చేస్తున్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాల మేరకు పీఎన్జీ, సీఎన్జీని విస్తరించాల్సి ఉందని చెప్పారు. 24 గంటల్లో ప్లాంట్లకు అనుమతి ఇవ్వడంతో పాటు పలు రాయితీలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు.

# బాలకృష్ణకు అరుదైన గౌరవం

## జీవిత సాఫల్య పురస్కారం అందచేత

న్యూఢిల్లీ,మార్చి26 : నందమూరి బాలకృష్ణ కెరీర్లో ఆయనకు మరో అరుదైన గౌరవం వచ్చి చేరింది. న్యూఢిల్లీలోని భరత్ మండపంలో అట్టహాసంగా జరిగిన అంతర్జాతీయ ఢిల్లీ చలనచిత్రోత్సవం 2026 వేడుకల్లో బాలకృష్ణను 'భైరవ-రుద్ర' జీవిత సాఫల్య పురస్కారం'తో ఘనంగా సత్కరించారు. సినిమా రంగంలో యాభై ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న బాలకృష్ణ పౌరాణిక పాత్రల్లో తండ్రికి తగ్గ తనయుడిగా మెప్పించడమే కాకుండా, మాస్ ఎంటర్‌టైనర్లతో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడం ఆయనకే చెల్లింది. మార్చి 25న జరిగిన ఈ వేడుకలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా చేతుల మీదుగా బాలయ్య ఈ అవార్డును అందుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'భగవంత్ కేసరి' 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలలో 'ఉత్తమ తెలుగు చిత్రం'గా నిలిచి సంచలనం సృష్టించింది. కళారంగానికి బాలకృష్ణ చేసిన విశేష కృషిని గుర్తిస్తూ 2025లో భారత ప్రభుత్వం దేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారం 'పద్మభూషణ్'తో గౌరవించింది. నటుడిగానే కాకుండా సేవా కార్యక్రమాలతో (బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి), రాజకీయ నాయకుడిగా కూడా బాలకృష్ణ తనదైన ముద్ర వేశారు.

# అమరావతి అగ్నిప్రమాదాలపై సిట్

## వరుస ప్రమాదాలపై విచారణ

అమరావతి,మార్చి26 : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఇటీవల వరుస అగ్నిప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి.. అమరావతి ప్రాంతంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదాలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ నెల 11వ తేదీన ఎల్ అండ్ టీ సంస్థ వద్ద, అలాగే 23వ తేదీన మేఘా ఇంజినీరింగ్ సంస్థ పరిధిలో జరిగిన అగ్నిప్రమాదాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ ఘటనలపై నిజానిజాలు వెలికితీయడానికి ప్రభుత్వం వెంటనే స్పందించి సిట్‌ను నియమించింది. ఈ దర్యాప్తు బృందానికి గుంటూరు అడిషనల్ ఎస్పీ రవికుమార్ నేతృత్వం వహించనున్నారు. బృందంలో నలుగురు సీఐలు, నలుగురు ఎస్సైలు ఉండగా, తుళ్లూరు సీఐ, డీఎస్పీ కూడా సభ్యులుగా ఉన్నారు. అదనంగా సాంకేతిక నిపుణుల సహకారంతో విచారణను మరింత లోతుగా కొనసాగించనున్నారు. అగ్నిప్రమాదాల వెనుక ఉన్న కారణాలు, ఏవైనా నిర్లక్ష్యాలు లేదా ఇతర అంశాలపై సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఘటనలపై సిట్ విచారణ ద్వారా పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

# రాంగ్‌రూట్‌లో వచ్చి ఢీకొన్న వాహనాలు

## జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ వెల్లడి

మార్కాపురం,మార్చి26 : జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై విచారణ చేస్తున్నామని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు. ఘటన జరిగిన సమయంలో బస్సు రాంగ్ రూట్‌లో ఉన్నట్టు ప్రాథమికంగా తెలుస్తోందన్నారు. బస్సు, టిప్పర్ రెండూ రాంగ్ రూట్‌లో ఉన్నాయన్నారు. టిప్పర్ డీజిల్ ట్యాంకర్‌ను బస్సు ఢీకొట్టడం వల్ల మంటలు చెలరేగాయని చెప్పారు. బస్సు స్టీరింగ్ స్ట్రక్ అవ్వడంతో అదుపుతప్పి టిప్పర్‌ను ఢీకొట్టినట్లు డ్రైవర్ చెప్పాడని, దీనిపై పూర్తి స్థాయిలో విశ్లేషించాల్సి ఉందని ఎస్పీ వెల్లడించారు.

# నేడు శ్రీరామనవమి వేడుక

## నగరంలో శోభాయాత్రకు భారీగా ఏర్పాట్లు

## యాత్ర మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్,మార్చి26 : శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా హైదరాబాద్ నగరంలో శుక్రవారం ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. సీతారాంబాగ్ దేవాలయం నుంచి కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల వరకు శోభాయాత్ర జరగనుంది. ఈ మార్గంలో వాహనాలకు అనుమతి ఉండదు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లోకి మళ్లించనున్నారు. సీతారాంబాగ్, బోయిగూడ కమాన్ నుంచి మల్లేపల్లి ఎక్స్ రోడ్స్ వైపు ట్రాఫిక్ మళ్లించనున్నారు. మంగళ్‌హాట్, గాంధీ విగ్రహం, పురానాపుల్, జుమేరాత్ బజార్ నుంచి వచ్చే వాహనాలను టక్కర్‌వాడీ జంక్షన్ వైపు డైవర్ట్ చేయనున్నారు. ఎంజే బ్రిడ్జ్, బేగంబజార్, అఫ్జల్‌గంజ్, సిటీ కాలేజీ వైపు వెళ్లే వాహనాలను జుమేరాత్ బజార్ మీదుగా మళ్లించనున్నారు. అబిడ్స్ జీపీఓ, సుల్తాన్ బజార్, కోఠి, అబిడ్స్ ప్రధాన రోడ్ల వద్ద ట్రాఫిక్‌ను నిలిపివేయనున్నారు. బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ రద్దీగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేందుకు హైదరాబాద్ పోలీసులు సిద్ధమవుతున్నారు. సీతారాంబాగ్ టెంపుల్ నుంచి సుల్తాన్‌బజార్ వరకు జరిగే ఈ శోభాయాత్ర మార్గంలో వాహనాలకు మళ్లింపులు అమలు చేస్తారు. ప్రత్యేకంగా బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంది. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. శ్రీరామనవమి శోభాయాత్రను అత్యంత వైభవంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సర్వం సిద్ధమయ్యారు. 2010లో ప్రారంభమైన ఈ యాత్ర అతి తక్కువ కాలంలోనే దేశవ్యాప్త గుర్తింపు పొందిందని, సీతారాం బాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే ఈ వేడుకను భక్తులు క్రమశిక్షణతో జరుపుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కోరారు.

# వినియోగదారులకు షాక్

## పెట్రో, డీజిల్ ధరలు పెంచి నయారా

న్యూఢిల్లీ,మార్చి26 : ప్రైవేటురంగ చమురు సంస్థ నయారా ఎనర్జీ వినియోగదారులకు షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేసింది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచింది. పెరిగిన ధరలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఆయా రాష్ట్రాలు విధించే వ్యాట్ ఆధారంగా ఈ పెంపు వర్తిస్తుంది. కొన్ని రాష్ట్రాల్లో ఈ పెంపు గరిష్ఠంగా రూ.5.30 వరకు ఉంటుంది. దేశవ్యాప్తంగా లక్షకు పైగా పెట్రోల్ పంపులు ఉండగా.. రష్యా చమురు సంస్థ అయిన రాస్‌నెఫ్ట్‌కు చెందిన నయారా ఎనర్జీ 6,967 పెట్రోల్ పంపులను ఆపరేట్ చేస్తోంది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలను సవరించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరో ప్రముఖ ప్రైవేటురంగ చమురు సంస్థ రిలయన్స్-బీపీ మాత్రం పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు. దేశవ్యాప్తంగా 2,185 ఔట్‌లెట్లను జియో-బీపీ నిర్వహిస్తోంది. సుమారు 90 శాతం మార్కెట్ వాటా కలిగిన ప్రభుత్వరంగ చమురు కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ మాత్రం సాధారణ పెట్రోల్, డీజల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు. ప్రీమియం పెట్రోల్ ధరను మాత్రం రూ.2.30 మేరకు ఇటీవల సవరించాయి. ఇండస్ట్రియల్ డీజిల్‌ను లీటరుకు రూ.22 చొప్పున పెంచాయి.

# వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో పురుగుల భోజనం

## ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షల జరిమానా విధింపు

న్యూఢిల్లీ,మార్చి26 : వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడికి చేదు అనుభవం ఎదురైంది. అతడికి అందించిన భోజనంలో పురుగులు కనిపించాయి. దీంతో రైల్వే శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షల జరిమానా విధించింది. పట్నా-టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించిన రితేష్ కుమార్ అనే ప్రయాణికుడికి ఈ అనుభవం ఎదురైంది .రితేష్ కుమార్ మార్చి 15వ తేదీన పట్నా-టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించారు. ఆ సమయంలో రితేష్‌కు అందించిన భోజనంలోని పెరుగులో పురుగులు కనిపించాయి. దీంతో షాకైన రితేష్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. రైల్వే సిబ్బంది కూడా ఆ భోజనాన్ని పరిశీలించారు. ఈ మొత్తం తతంగాన్ని రితేష్ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. వీడియోపై రైల్వే మంత్రిత్వ శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షలు జరిమానా విధిస్తున్నట్టు తెలిపింది. అలాగే ఆ రైల్లో కేటరింగ్ చేసిన ఫుడ్ సర్వీస్ ప్రొవైడర్‌కు రూ.50 లక్షల జరిమానా విధించడంతో పాటు అతడి కాంట్రాక్టును కూడా రద్దు చేసింది. రైల్వే ప్రయాణికుల భద్రతకే తమ మొదటి ప్రాధాన్యం అని తేల్చి చెప్పింది.


BAJAJ FINANCE

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

సమోదిత కార్యాలయం: కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్, ముంబయి, పూణె రోడ్, అకుర్ది, పూణె-411035
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం. 12 3 347 3వ అంతస్తు, పుడా లే-అవుట్ రింగ్ రోడ్ అనంతపూర్-515004

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8 (1)తో చదువబడుతూ అనుబంధం-4 ప్రకారం)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల లోపుగా సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ **రిజిస్టర్డ్ పోస్ట్ ("నోటీస్")** ద్వారా చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ జారీ చేయడమైనది. సదరు రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినచో **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి క్రింద తెలిపిన మొత్తము మరియు అంగీకరించిన రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు), తనఖాదారు(లు) & హామీదారు(ల) పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | 13(2) నోటీసు తేది మరియు 13(2) క్రింద నోటీసులోని మొత్తము మరియు స్వాధీనతా తేది |
|---|---|---|
| **P567PBL12541968** **1. భవానీ శారీస్, ప్రొప్రైటర్ ఎల్. సుబ్బరాయుడు,** నివాసం: డోర్ నెం డి నెం 5-1-6 ఫిఫిత్ రోడ్ అనంతపురం గ్రామం అనంతపురం మండలం అనంతపురం జిల్లా, ఎపి-515004. సంప్రదించండి: 9494435508, ఇ-మెయిల్ ఐడి: lvivek650@gmail.com, **మరియు** నివాసం: ఎస్.నెం. 2156, ప్లాట్ నెం.308 పైకి, డి.నెం.లు 5-1-6, ప్రస్తుత వార్డ్ నెం. 5, Asst No. 1001017372, H.S.C.No. 3036868, అనంతపురం మున్సిపల్ ఏరియా లిమిట్స్, అనంతపురం జిల్లా. (ప్రాంతం పేరు: అనంతపురం మున్సిపాలిటీ, 515001. **2. లక్కే నాగమ్మ భర్త లక్కే ఓబులేసు,** నివాసం: 5-1-42 5వ రోడ్డు అనంతపురం ఆంధ్రప్రదేశ్ 515001, సంప్రదించండి: 9494435508 ఇ-మెయిల్ ఐడి: lvivek650@gmail.com **3. లక్కే సుబ్బరాయుడు తండ్రి లక్క ఓబులేసు,** నివాసం: 5 1 6 5వ రోడ్డు అనంతపురం ఆంధ్రప్రదేశ్ 515001, సంప్రదించండి: 9494435508 ఇ-మెయిల్ ఐడి: lvivek650@gmail.com | అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో డోర్ నెం. 5-1-6, ఇల్లు, పాత వార్డు నెం. 2, కొత్త వార్డు 2, ప్రస్తుత వార్డు నెం. 5, ప్లాట్ నెం. 308, అసెస్‌మెంట్ నెం. 1001017372, అనంతపూర్, రిజిస్ట్రేషన్ జిల్లా అనంతపూరం, సబ్ జిల్లా అనంతపురం, టౌన్, అనంతపూర్ మున్సిపల్ కార్పొరేషన్ వద్ద సర్వే నెం. 2156లోని 72.6 చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** అదే ప్లాటులో సరళ యొక్క ఇంటి డోర్ నెం. 5-1-7, **పడమర:** తండ నాయక్ ఇంటి డోర్ నెం. 5-1-5, **ఉత్తరం:** ఎన్. ఉలిగన్న ప్లాటు, **దక్షిణం:** 72.6 చ.గ.ల సైట్ విస్తీర్ణపు పై సదరు సరిహద్దులలోని రోడ్డు మరియు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో ఇల్లు. | 12.01.2026 రూ. 20,90,551/- (రూపాయలు ఇరవై లక్షల తొంభై వేల ఐదు వందల యాభై ఒకటి మాత్రమే) స్వాధీనతా తేది 21.03.2026 |

**తేది: 26.03.2026**
**ప్రదేశం: ఆంధ్రప్రదేశ్**

**సం/- అధీకృత అధికారి,**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

# సంపాదకీయం

## ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం !

అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్ధాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్ధానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క ఆనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా–ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్ధాలకు ముగింపు పలుకుతాననీ, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్ధాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷–లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్ధాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హొర్ముజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఎవరికైనా కష్టమే.

# కేరళ ఎన్నికల్లో ఫిరాయింపుల బెడద



అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమైన కేరళ రాష్ట్రంలో ఇప్పుడు రాజకీయంగా అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న పినరయి నేతృత్వం లోని వామపక్ష కూటమి (ఎల్‌డిఎఫ్) మూడోసారి అధికారం లోకి రావడానికి అభివృద్ధి మార్కుతో గట్టి ప్రయత్నాలు చేస్తుండగా, పదేళ్లుగా అధికారానికి దూరమైన కాంగ్రెస్ నాయకత్వం లోని యుడిఎఫ్ రాష్ట్రంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న ముస్లిం క్రైస్తవ ఓటర్లను ఆకర్షించడానికి పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉంది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఊహించని విధంగా విజయాలను దక్కించుకున్న బిజెపి స్థానిక నాయకత్వంలో మంచి ఊపు వచ్చింది. కేంద్రం లోని ప్రధాని మోడీ తోసహా ఇతర నేతలు కేరళలో ప్రచారం ముమ్మరం చేయడంతో రాష్ట్రంలో బలమైన ముద్రవేయాలని బిజెపి భావిస్తోంది. అయితే ఇప్పుడు అన్ని పార్టీలకు ఫిరాయింపుల ప్రహసనం సమస్యగా మారింది. బిజెపి ఈమేరకు ఫిరాయింపుదార్లకు స్వాగతం పలకడం ప్రారంభించింది. కాంగ్రెస్ సీనియర్ నేతలైన ఎ.కె. ఆంటోనీ, కె. కరుణాకర్ వంటి వారి తనయలు అనిల్ ఆందోనీ, పద్మజా వేణుగోపాల్ బిజెపిలో చేరడం కాంగ్రెస్‌కు ఒక విధంగా తీవ్ర అసౌకర్యానికి గురి చేసింది. ఇదే సమయంలో బిజెపికి చెందిన అధికార ప్రతినిధి సందీప్ వారియర్ కాంగ్రెస్ లోకి చేరడం, త్రిక్కర్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలబడడం జరిగాయి. రాష్ట్రంలో పెద్ద పార్టీ అనిపించుకున్న సిపిఎం ఐదుగురు సీనియర్ నేతలను కోల్పోయింది. వారు ప్రత్యర్థి రాజకీయ శిబిరంలో చేరారు. మాజీ మంత్రి జి. సుధాకరన్, అయిషా పొట్టి, ఎస్ రాజేంద్రన్, పికె శశి, కారత్ రసక్, వీరంతా మాజీ ఎంఎల్‌ఎలు సిపిఎంను విడిచిపెట్టేశారు. కన్నూర్ నుంచి ఇద్దరు సిపిఎం సీనియర్ నేతలు వి. కుంజు క్రిష్ణన్, టి.కె గోవిందన్ కూడా సిపిఎంను విడిచిపెట్టి వ్యవస్థాపరమైన సంక్షోభాన్ని మిగిల్చారు. నామినేషన్లకు తుది గడువు సమీపిస్తున్న తరుణంలో వర్కలాకు చెందిన సిపిఎం ఏరియా కమిటీ సభ్యురాలు స్మితా సుందరేశన్ కాషాయం నీడలో చేరడానికి నిర్ణయించడం సిపిఎంకు ఏం తోచడం లేదు. ఆమెను బిజెపి తక్షణం స్వాగతించి వర్కలా నియోజకవర్గంనుంచి బరిలోకి దింపింది. ఈ నియోజకవర్గానికి ప్రస్తుతం సిపిఎం నాయకుడు వి. జాయ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిపిఐకి కూడా ఫిరాయింపుల సమస్య తప్పలేదు.

చాశ్రీంశీ =ముఘ – నోరుజారి.. నవ్వులపాలు! ఈ పార్టీకి చెందిన ఇద్దరు మాజీ శాసనసభ్యులు కె. అజిత్, సిసి ముకుందన్ కాంగ్రెస్ మద్దతు కోసం విఫలయత్నం చేసిన తరువాత పార్టీని విడిచిపెట్టి బిజెపి గొడుగు కింద చేరారు. సిపిఎం నుంచి అనూహ్యంగా ఆ పార్టీ నాయకులు పార్టీని విడిచిపెట్టి పోవడం రాష్ట్రం లో రాజకీయ వాతావరణం మారుతోందనడానికి ప్రబల తార్కాణంగా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్)తీవ్రంగా విమర్శిస్తోంది. దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న ఎల్‌డిఎఫ్ కూటమికి ఈ ఫిరాయింపులు నిజమైన సవాళ్లను విసురుతున్నాయి. సిపిఎం తన సైద్ధాంతిక భావజాలాన్ని విస్తృతంగా వ్యక్తం చేసినప్పటికీ, ఎన్నికల ఫలితం పార్టీకి, అసమ్మతివాదులకు ఇద్దరికీ నిర్ణయాత్మకంగా ఉంటుందని చెప్పవచ్చు. ఇది తాజాగా పార్టీకి సమస్యగా తయారు కావచ్చు. ఇదిలా ఉండగా ఈసారి కేరళ అసెంబ్లీ ఎన్నికలపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావం కొంత ఉంటుందని అంటున్నారు. అందుకని గల్ఫ్ దేశాల్లో ఉన్న ప్రవాస కేరళ ఓటర్లను ఓటింగ్‌కు రప్పించడానికి పార్టీలు అవసరమైతే ఛార్టర్డ్ విమానాలు వినియోగించాలనే యోచనలో ఉన్నాయి. కేరళ తుది జాబితా లోని 2.69 కోట్ల ఓటర్లలో 2.23 లక్షల ఓటర్లు ప్రవాస ఓటర్లేనని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. అనేక నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను వీరు నిర్ణయించే పరిస్థితి కనిపిస్తోంది. ఉదాహరణకు కోజికోడ్ లోని కుట్టేయవాడి స్థానంలో 16,002 మంది ప్రవాస ఓటర్లు ఉన్నారు. గత ఎన్నికల్లో విజయం నిర్ణయించిన మార్జిన్ కేవలం 333 ఓట్లే కావడం గమనార్హం. పొరుగున ఉన్న నాదపురం సీటులో 12,424 ప్రవాస ఓటర్లు ఉన్నారు. ఇక్కడ విజయం నిర్ణయించిన మార్జిన్‌లో కేవలం 3385 ఓటర్లు మాత్రమే. రాష్ట్రానికి చెందిన ప్రవాస ఓటర్లలో ఎక్కువ మంది మలబార్ రీజియన్ వారే. కొజికోట్‌లో (57,679), కన్నూరులో (52163), మలప్పురం లో (39501) ఉన్నారు.సాధారణంగా యుఎఇ నుంచి 8 చార్టర్డ్ విమానాలను ఏర్పాటు చేసే వాళ్లమని, ఈసారి అలాంటి పరిస్థితి లేదని యుఎఇ కేరళ ముస్లిం కల్చరల్ సెంటర్ ప్రెసిడెంట్ పుదుర్ రెహమాన్ వెల్లడించారు. ఈ ప్రభావం ఉత్తర కేరళ లోని మలప్పురం, కొజికోడ్, కాసర్‌గోడ్, పాలక్కార్, త్రిశ్శూర్, నియోజకవర్గాల్లో కనిపించనుంది. కేంద్రం లోని ప్రధాని మోడీ తోసహా ఇతర నేతలు కేరళలో ప్రచారం ముమ్మరం చేయడంతో రాష్ట్రంలో బలమైన ముద్రవేయాలని బిజెపి భావిస్తోంది. ఇది తాజాగా పార్టీకి సమస్యగా తయారు కావచ్చు. ఇదిలా ఉండగా ఈసారి కేరళ అసెంబ్లీ ఎన్నికలపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావం కొంత ఉంటుందని అంటున్నారు. మరిన్ని కనుగొనండి వార్తాపత్రిక హోమ్ డెలివరీ జిల్లా వార్తలు వ్యాపార సలహా సేవలు త్రిముఖ పోటీతో తీవ్ర ఉత్కంఠభరితంగా తయారైన ఈ ఎన్నికల పోరులో ప్రతి ఓటూ ముఖ్యమైనదే. అందుకని గల్ఫ్ దేశాల్లో ఉన్న ప్రవాస కేరళ ఓటర్లను ఓటింగ్‌కు రప్పించడానికి పార్టీలు అవసరమైతే ఛార్టర్డ్ విమానాలు వినియోగించాలనే యోచనలో ఉన్నాయి. కేరళ తుది జాబితా లోని 2.69 కోట్ల ఓటర్లలో 2.23 లక్షల ఓటర్లు ప్రవాస ఓటర్లేనని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. అనేక నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను వీరు నిర్ణయించే పరిస్థితి కనిపిస్తోంది. ఉదాహరణకు కోజికోడ్ లోని కుట్టేయవాడి స్థానంలో 16,002 మంది ప్రవాస ఓటర్లు ఉన్నారు. గత ఎన్నికల్లో విజయం నిర్ణయించిన మార్జిన్ కేవలం 333 ఓట్లే కావడం గమనార్హం. పొరుగున ఉన్న నాదపురం సీటులో 12,424 ప్రవాస ఓటర్లు ఉన్నారు. ఇక్కడ విజయం నిర్ణయించిన మార్జిన్‌లో కేవలం 3385 ఓటర్లు మాత్రమే. రాష్ట్రానికి చెందిన ప్రవాస ఓటర్లలో ఎక్కువ మంది మలబార్ రీజియన్ వారే. కొజికోట్‌లో (57,679), కన్నూరులో (52163), మలప్పురం లో (39501) ఉన్నారు. చాశ్రీంశీ =ముఘ – నవ్విపోదురుగాక ట్రంప్‌నకేటి సిగ్గు! ఈ గల్ఫ్ దేశాల ఓటర్లు ఓటు వేయకపోతే కొన్ని నియోజకవర్గాల్లో వెలువడే ఫలితాలపై ప్రభావం ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. గల్ఫ్ ప్రాంతంలో ఉన్న కేరళ వాసుల సంఖ్య సుమారు 22 లక్షలు. ఎన్నికలప్పుడు తమ ఓటు వేయడానికి యుఎఇ, సౌదీ అరేబియా, కువైట్ తదితర దేశాల నుంచి స్వరాష్ట్రమైన కేరళకు తిరిగి రావడం పరిపాటిగా జరుగుతోంది. ఈసారి ఎన్నికలతోపాటు ఈస్టర్, ఇతర పండగలు ఉండడంతో సొంత ప్రాంతాలకు వచ్చే వారి సంఖ్య భారీగా ఉండేది. కానీ ఇప్పుడు యుద్ధం వల్ల వారు సులభంగా స్వదేశానికి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. వచ్చినా సగానికి సగం సంఖ్య తగ్గుతుందని ప్రవాస గ్రూపులు అంచనా వేస్తున్నాయి. సాధారణంగా యుఎఇ నుంచి 8 చార్టర్డ్ విమానాలను ఏర్పాటు చేసే వాళ్లమని, ఈసారి అలాంటి పరిస్థితి లేదని యుఎఇ కేరళ ముస్లిం కల్చరల్ సెంటర్ ప్రెసిడెంట్ పుదుర్ రెహమాన్ వెల్లడించారు. ఈ ప్రభావం ఉత్తర కేరళ లోని మలప్పురం, కొజికోడ్, కాసర్‌గోడ్, పాలక్కార్, త్రిశ్శూర్, నియోజకవర్గాల్లో కనిపించనుంది. ఈ నేపథ్యంలో ముస్లిం లీగ్ జనరల్ సెక్రటరీ పిఎంఎ సలాం, సీనియర్ కాంగ్రెస్ నేత విడి సతీశన్ ఈసారి ఎన్నికల్లో ఓట్లు వేసేందుకు ప్రవాస ఓటర్ల కోసం ఛార్టర్డ్ విమానాలను వినియోగించే ఆలోచనలో ఉన్నట్టు చెప్పారు.

## మార్కాపురం బస్సు ప్రమాదం దారుణం

### బాధ్యుతలపై చర్యలు తప్పవన్న మంత్రి మండిపల్లి

మార్కాపురం,మార్చి26 : ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన బస్సు ప్రమాద ఘటన బాధాకరమని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రమాదంలో 13 మంది మరణించారని... మృతుల కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి వెల్లడించారు. కర్నూలు ఘటన జరిగిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని.. ట్రావెల్స్ బస్సుల తనిఖీలు నిర్వహిస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడం చాలా బాధాకరమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిండు ప్రాణాలు కోల్పోవడం చాలా విషాదకరమన్నారు. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించారు. ప్రమాదంపై పూర్తి వివరాలు సేకరించాలని వారికి సూచించారు.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం: చింతా డిమాండ్

కర్నూలు,మార్చి26 : రాష్ట్రంలో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరగడం బాధాకరమని, మృతుల కుటుంబాలకు రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని కేంద్రమాజీ మంత్రి చింతామోహన్ ప్రభుత్వాన్ని కోరారు. మార్కాపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవదహనమైన విషయం తెలిసిందే. కర్నూలు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గల్ఫ్ యుద్ధం జరిగినప్పుడు అప్పటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అక్కడికి వెళ్లి యుద్ధాన్ని ఆపివేశారని, ఆ ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందిందన్నారు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్రమోదీ యుద్ధం అపే ప్రయత్నం ఎందుకు చేయడం లేదన్నారు. అమరావతిలో రూ.వేల కోట్లు ఖర్చు చేయడం సరికాదన్నారు.

## ఎర్రచందనం అక్రమ రవాణా కేసు

### వైసిపి నేతకు జైలు శిక్ష విధించిన కోర్టు


చిత్తూరు,మార్చి26(ఆర్‌ఎన్‌ఎ): శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వైసీపీ నాయకుడికి తిరుపతి ఆర్‌ఎస్‌ఎస్ ఏడీజే కోర్టు జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఎర్రావారిపాలెం మండలం యనమలవారిపల్లెకు చెందిన ఉటుకూరి చెంగల్‌రెడ్డి, తిమ్మసముద్రానికి చెందిన వెంకట్‌రెడ్డి 2015వ సంవత్సరంలో శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డారు. వీరిపై భాకరాపేట స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. చెంగల్‌రెడ్డిపై నేరం రుజువు కావడంతో తిరుపతి ఆర్‌ఎన్‌ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి రెండేళ్ళ జైలు శిక్ష, రూ.20 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఇఃబిస2.తూణజరిమానా చెల్లించకపోతే మరో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాల్సివుంటుందన్నారు. ఈ కీలకమైన కేసు విచారణ, పర్యవేక్షణ, కోర్టు లైజనింగ్‌లో కృషి చేసిన డీఎస్పీ ప్రసాద్, స్పెషల్ ప్రాసిక్యూటర్ అమరనారాయణ, అప్పటి ఎస్‌ఐ నెట్టి కంఠయ్య, ప్రస్తుత సీఐ సత్యనారాయణ, ఎస్‌ఐ కృష్ణయ్య, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ హరినాథ్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ నరసింహులును ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు. శిక్ష పడిన చెంగల్‌రెడ్డి భార్య రె÷–డడెమ్మ ప్రస్తుతం ఎర్రావారిపాలెం ఇన్‌చార్జ్ ఎంపీపీగా వుండగా చెంగల్‌రెడ్డి గతంలో మండల వైసీపీ అధ్యక్షుడిగా పనిచేశారు.

## ఆనంద నిలయం.. ఆదిశక్తి ఆలయం

భారతదేశంలో అష్టాదశ శక్తి పీఠాల అమ్మవార్లు ఒకే దగ్గర కొలువైన క్షేత్రం ఆనందాశ్రమం. సిద్దిపేట జిల్లా కొండపాక సమీపంలో ఉన్న ఈ ఆనంద నిలయంలో ఎందరో వృద్ధులు విశేష జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. అలాంటి ప్రాంగణం ఇప్పుడు ఆధ్యాత్మిక క్షేత్రమై అలరారుతున్నది. దేశంలోని వివిధ రాష్ట్రాలలో భక్తుల కొంగుబంగారంగా పూజలు అందుకుంటున్న అమ్మవార్లు ఇక్కడ కొలువుదీరారు. హైదరాబాద్–కరీంనగర్ రాజీవ్ రహదారిలో కొండపాకలో ఉన్న ఈ సువిశాలమైన ప్రాంగణం ఇప్పుడు ఓ ఆధ్యాత్మిక కేంద్రం.శక్తిపీఠాలు పద్దెనిమిది. వీటిలో పదిహేడు మనదేశంలో ఉండగా శాంకరీదేవి శ్రీలంకలోని ట్రింకోమలిలో ఉంది. కామాక్షి (కంచి), శృంఖల (కోల్‌కతా), చాముండేశ్వరి (మైసూరు), జోగులాంబ (అలంపూర్), భ్రమరాంబ (శ్రీశైలం), మహాలక్ష్మి (కొల్హాపూర్), ఏకవీర (మాహుర్), మహాకాళి (ఉజ్జయిని), పురుహూతిక (పిఠాపురం), గిరిజ (జాజ్‌పూర్), మాణిక్యాంబ (ద్రాక్షారామం), కామరూపిక (కామాఖ్య), మాధవేశ్వరి (ప్రయాగ), వైష్ణవీదేవి (జమ్మూ), మంగళగౌరి (గయ), విశాలాక్షి (కాశి), సరస్వతీ దేవి (శ్రీనగర్) రూపాలను ఆనంద నిలయంలో దర్శించుకోవచ్చు. ఇదే ప్రాంగణంలో లక్ష్మీగణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శివపార్వతులతో కూడిన 22 దేవాలయాలను నిర్మించడం విశేషం.

ఆధ్యాత్మిక శోభ సామాజిక సేవ...

కరీంనగర్‌కు వెళ్లే రాజీవ్ రహదారికి ఆనుకుని కొండపాక గ్రామ శివారులో ఆనంద నిలయం ఆవరణలో ఈ క్షేత్రం ఉంది. శక్తిపీఠాల ఆలయానికి కుడిపైపున శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం కొలువైంది. అమ్మవారి మందిరానికి ఎదురుగా అరుదైన గోవులతో ఓ గోశాలనూ నిర్వహిస్తున్నారు. ఇది పిరమిడ్ ఆకృతిలో ఉండటం విశేషం. మరోపక్క ఆనంద్ నిషాంత్ బాలసదన్ చారిటబుల్ ట్రస్టు, ఆనంద నిలయం వృద్ధాశ్రమం ఉండటంతో ఆ ప్రాంతం భక్తులు, సామాజిక సేవకుల సందర్శనలతో సందడిగా ఉంటుంది. గోశాల ప్రాంగణంలో శ్రీరాధాకృష్ణసమేత గోమాత మందిరం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. సమీపంలోనే సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల దవాఖాన నిర్మాణం జరుగుతున్నది.



ఆధ్యాత్మికం

# వంద శాతం పన్ను వసూళ్ల పై అధికారులు దృష్టి సారించాలి

**● ఏప్రిల్ 2న గ్రామ సభ నిర్వహణకు చర్యలు ● పంచాయతీ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గ్రామాలలో 100% పన్ను వసూళ్ల పై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న ప్రతి నిర్మాణం యొక్క అసెస్మెంట్ 100% పూర్తి చేయాలని, ప్రతి ఇంటి నుంచి ఆస్తి పన్ను తప్పనిసరిగా వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో అక్రమ నిర్మాణాలు జర్గకుండా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు.మండల కేంద్రాలలో ఉన్న వ్యాపార సంస్థల యొక్క సంపూర్ణ వివరాలు దగ్గర అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆస్తి పన్ను చెల్లించని పక్షంలో రైస్ మిల్లర్లు, ఇతర వాణిజ్య కార్యక్రమాలను మూసి వేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్టిసి బస్ స్టాండ్, ప్రభుత్వ కార్యాలయాలు , వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలు కూడా పన్ను చెల్లించాల్సి ఉంటుందని, పెండింగ్ ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా డిమాండ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో అక్రమ నిర్మాణాలను రెగ్యులరైజ్ చేయాలని లేని పక్షంలో తొలగించాలని అన్నారు. రోడ్ల పై చెత్త ఉండకుండా రెగ్యులర్ పారిశుధ్య చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో ఖాళీ స్థలంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని, మద్యం షాపుల వద్ద చెత్త ఉంటే భారీ స్థాయిలో జరిమానాలు విధించి సేకరించాలని కలెక్టర్ తెలిపారు.ఏప్రిల్ 2న జరిగే గ్రామ సభ కు పటిష్ట ఏర్పాట్లు చేయాలి, గ్రామ సభ లో ప్రభుత్వం గత 2 సంవత్సరాలుగా అమలు



చేస్తున్న వివిధ పథకాల వివరాలు, గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులను, ఆర్థిక సంఘం నిధుల వినియోగం పై ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామ సభ కార్యక్రమం పై ముందస్తుగానే ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 16 న మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమానికి ప్రజలకు స్వశక్తి మహిళా సంఘాల బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ, వ్యవసాయ యాంత్రీకరణ, వివిధ శాఖలలో ఏమైనా ఆస్తుల పంపిణీ ఉంటే ఆరోజు పెట్టుకోవాలని, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాలని, స్థానిక ప్రజాప్రతినిధులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డి ఎల్ పి ఓ లు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి సందర్భంగా బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించిన ఏసీపీ





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదావరిఖని వన్ టౌన్ శ్రీకోదండ రామాలయం లో రేపు జరిగే కళ్యాణం కోసం బందోబస్త్ కోసం ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను గోదావరిఖని ఏసీపీ ఏం. రమేష్ స్వయంగా పరిశీలించారు. పండుగ సందర్భంగా భక్తుల భారీ రద్దీ ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, ఆలయ పరిసరాల్లో పోలీసు సిబ్బందిని నియమించి బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, క్యూలైన్ల ద్వారా భక్తులను సజావుగా పంపించేలా చర్యలు చేపట్టామని చెప్పారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. పండుగ వేళ శాంతి భద్రతలు కాపాడటంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న విరూపాక్ష పరిశ్రమ

**● విరూపాక్ష పరిశ్రమపై చర్యలు తీసుకువాలని పిర్యాదు**

**పటాన్చెరు(గడ్డపోతారం), మార్చ్ 26(ది క్రైమ్ న్యూస్):** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అల్లినగర్ గ్రామంలో ప్రభుత్వ భూములపై కొనసాగుతున్న అక్రమ ఆక్రమణలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ విషయంపై కిష్టాయ్యపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీకాంత్ గురువారం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, అల్లినగర్ గ్రామంలోని సర్వే నంబర్ 42లో సుమారు 36 ఎకరాల ప్రభుత్వ (సీలింగ్) భూమిని విరుపాక్ష సంస్థ యాజమాన్యం పునరావృతంగా ఆక్రమిస్తున్నట్లు ఆరోపించారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడంతో ఆక్రమణలు మరింత విస్తరిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఇక అయ్యమ్మ చెరువులో కూడా ఇదే యాజమాన్యం అక్రమంగా భూములను ఆక్రమిస్తున్నట్లు ఫిర్యాదులో వెల్లడించారు. రెవెన్యూ చట్టాలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ జరుగుతున్న ఈ చర్యలపై అధికారుల నిర్లక్ష్యం పరిస్థితిని మరింత



దిగజార్చుతోందని విమర్శించారు. ఈ ఆక్రమణలు ప్రభుత్వ ఆస్తులకు మాత్రమే కాకుండా పర్యావరణ సమతుల్యతకు కూడా ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన హైడ్రా కార్యక్రమాలను ఉదాహరిస్తూ, ప్రభుత్వ భూములు, చెరువులను రక్షించే దిశగా తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. **ప్రధాన డిమాండ్లు ఇవే:**

- అల్లినగర్ సర్వే నంబర్ 42లో తక్షణ స్థల పరిశీలన – మొత్తం భూమికి స్పష్టమైన సరిహద్దుల నిర్ధారణ – అన్ని అక్రమ ఆక్రమణల తొలగింపు – బాధ్యులపై






కఠిన చట్టపరమైన చర్యలు – భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా ఫెన్సింగ్ ఏర్పాటు ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు డిమాండ్ చేశారు.

# అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలి

**● పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ● ఐటిసి పరిశ్రమ ఆధ్వర్యంలో పాఠశాలలకు కంప్యూటర్లు, బల్దియాకు ఆటోల పంపిణీ..**

**పటాన్చెరు(బొల్లారం),మార్చ్ 26(ది క్రైమ్ న్యూస్):** పరిశ్రమలు తమ సామాజిక బాధ్యత నిధుల ద్వారా గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి మరింత సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం అమీన్పూర్ సర్కిల్ బొల్లారం డివిజన్ పరిధిలో ఐటీసీ పరిశ్రమ సౌజన్యంతో 32 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన కంప్యూటర్లు, చెత్త సేకరణ ఆటోలు, త్రీ చక్ర సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొల్లారం పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలలకు 15 కంప్యూటర్లు, రెండు ప్రింటర్లు, బొల్లారం మున్సిపల్ విభాగానికి 8 చెత్త సేకరణ ఆటోలు, దివ్యాంగుల కోసం 3 త్రి చక్ర సైకిళ్లను లను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీసీ కంపెనీ తన సామాజిక బాధ్యతలో భాగంగా పాఠశాలల అభివృద్ధికి, బొల్లారం డివిజన్ పరిధిలో పారిశుధ్యం పెంపొందించేందుకు సహకారం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వం అందించే నిధులతో పాటు స్థానికంగా ఏర్పాటుచేసిన పరిశ్రమల సహకారంతో సిఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తే అభివృద్ధి సుసాధ్యం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్నామని.. ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సిఐ రవీందర్ రెడ్డి, మాజీ



జెడ్పిటిసి బాల్ రెడ్డి, బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఐటీసీ సంస్థ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ప్లాంట్ హెడ్ సుబ్రహ్మణ్యం, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అరైవ్ అలైవ్ పేస్ 3 భాగంగా రహదారి భద్రత

**- రామగుండం ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్**



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** అరైవ్ ఆ లైవ్ 3వ దశ రాష్ట్రవ్యాప్తంగా 25-03-2026 నుండి 31-03-2026 వరకు నిర్వహించబడుతుంది. మన రామగుండం కమిషనరేట్ పరిధిలో రహదారి భద్రతను పెంపొందించడానికి, ఈరోజు కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఆదేశాల మేరకు ఈరోజుసి.హెచ్. శ్రీనివాస్ ట్రాఫిక్ ఏసీపి, రామగుండం ఆదేశానుసారం. ఈరోజు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక లక్ష్మీ నగర్ ఏరియాలో అవగాహన కార్యక్రమం జరిగింది ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు ఓటెక్ చేసేటప్పుడు రైట్ సైడ్ నుంచి మాత్రమే ఓవర్టేక్ చేయవలెనని పార్కింగ్ ప్లేస్లో చేయాలని పార్కింగ్ వాహనదారులకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ చేయాలని లక్ష్మీ నగర్ లోని వర్తక వ్యాపారులకు ప్రజలకు సూచించడం జరిగింది. వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఉంచుకోవాలని. మద్యం తాగి వాహనం నడపరాదని ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో .జి. హరి శేఖర్ మరియు చీ. రామరాజు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రామగుండం కమిషనరేట్‌లో సరిపడా ఇంధన నిల్వలు అవసరానికి మించి నిల్వ చేయొద్దు

**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో పెట్రోల్, డీజిల్‌కు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని,ఎలాంటి కొరత లేదని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు.గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ,సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురై ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్‌తో పాటు క్యాన్లు,వాటర్ టిన్‌లలో కూడా ఇంధనం నింపించుకుంటున్నారని తెలిపారు. దీంతో అనవసర రద్దీ ఏర్పడి సరఫరా వ్యవస్థకు అంతరాయం



కలుగుతున్నదని పేర్కొన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నదని చెప్పారు.ఎటువంటి కొరత పరిస్థితి లేదని స్పష్టం చేశారు.ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని,అలా చేయడం వల్ల ఇతరులకు ఇబ్బందులు కలుగుతాయని సూచించారు.సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని సమాచారాన్ని పంచుకోవడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. కమిషనరేట్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని,వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**- ట్యాంకర్ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతపై పోలీసుల సూచనలు. గోదావరిఖని ఏసిపి ఎం రమేష్**





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం అరైవ్ అలైవ్ కార్యక్రమం మూడవ దశలో భాగంగా అంతర్గం ఎస్ ఐ వెంకట్ ఆధ్వర్యంలో కుందనపల్లి లోని ఐ ఓ సి ఎల్ డిపోలో ట్యాంకర్ డ్రైవర్లకు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడం జరిగింది ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ మరియు రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ హాజరై ట్యాంకర్ డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి డ్రైవర్ బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా ట్యాంకర్ డ్రైవర్లు దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేసే సందర్భంలో జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, అలసటతో డ్రైవింగ్ చేయరాదని సూచించారు. వేగ పరిమితులను పాటించడం, సీటుబెల్ట్ ధరించడం, మొబైల్ ఫోన్ వినియోగాన్ని నివారించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్యాంకర్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిస్తామని హామీ ఇచ్చారు.

# వరల్డ్ లార్జెస్ట్ పార్టీ బిజెపి తిరుగులేని శక్తిగా బిజెపి

**● గల్లీ నుండి ఢిల్లీ వరకు దేశవ్యాప్తంగా బిజెపి విస్తరించింది ● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**





**కరీంనగర్ టౌన్,మార్చ్26(ది క్రైమ్ న్యూస్):** నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ సిద్ధాంతంతో, ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా, వరల్డ్ లార్జెస్ట్ పార్టీగా, తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 24 వ డివిజన్ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజున డివిజన్లోని గుండి హనుమాన్ వద్ద నూతనంగా నిర్మించిన బిజెపి జెండా గద్దె , పార్టీ జెండా ఆవిష్కరణ సందర్భంగా గంగా డి కృష్ణారెడ్డి పై వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ప్రపదమంగా డివిజన్లో కాషాయ జెండా ఎగిరిందని, కార్పొరేటర్ గా సత్యనారాయణ రెడ్డి ఘన విజయం సాధించి, డివిజన్లో పార్టీ జెండా గద్దెను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. నేడు బీజేపీ గల్లీ నుండి ఢిల్లీ వరకు దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. బిజెపి మోది సర్కార్ పాలనతోనే నేడు దేశం సుభిక్షంగా ఉందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు , అగ్రరాజ్యాలు యుద్ధాలతో కొటు మిట్టాడుతుంటే, మోదీ ప్రభుత్వం సుస్థిర పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలకు నేడు మోడీ ప్రభుత్వ పాలన విధానం దిక్సూచిగా మారిందన్నారు. భారతదేశం నేడు విశ్వ గురువు స్థాయికి చేరుకుందన్నారు. దేశ భవిష్యత్తు కోసం, ప్రజల సంక్షేమం, అభివృద్ధి, భద్రత కోసం బిజెపి నిరంతరం ఆలోచిస్తుందన్నారు. కానీ దేశంలోని అనేక పార్టీలు మాత్రం బిజెపి విధానాలకు భిన్నంగా ఉంటాయని, ఆయా పార్టీలు, మనం బాగుంటే చాలు, మన కుటుంబం బాగుంటే చాలు అనుకునే స్వార్థం తో నే నేటికీ రాజకీయాలు చేస్తున్నాయని ఘాటుగా విమర్శించారు. భవిష్యత్తు అంతా బిజెపి దేనని, కరీంనగర్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేసినట్టే, గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీమేయర్ వై. సునీల్ రావు,వెస్ట్ జోన్ అధ్యక్షులుజాడి బాల్ రెడ్డి, అధికార ప్రతినిధి ఊగేల సుధాకర్ పటేల్, నాయకులుగుజ్జ శ్రీనివాస్, డివిజన్ వాసులు అట్ల జగన్ రెడ్డి, కుటాడి శ్రీనివాస్, విష్ణు వర్ధన్, ప్రశాంత్, స్వామి, ఆంజనేయులు, గంగసాని మునీన్దర్, దాసరి రాజి రెడ్డి, తదితరుల పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో వరద నిర్వహణపై అవగాహన సదస్సు





**కరీంనగర్ టౌన్, మార్చ్26(ది క్రైమ్ న్యూస్):** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి , ఎన్సీసీ 9వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ ఏ.కే. జయంత, ఇతర ఎన్సీసీ అధికారులతో కలిసి, స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో యువ ఆపదమిత్ర పథకం భాగంగా నిర్వహించిన వరద నిర్వహణ అవగాహన సదస్సులో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విపత్తుల నిర్వహణపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని, దీనికి సమాజంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నదని పేర్కొన్నారు. ఎన్సీసీ కేడెట్లకు ఈ అంశాలపై శిక్షణ ఇవ్వడం ద్వారా సమాజానికి సేవ చేయగల సత్తా పెంపొందుతుందని తెలిపారు. లెఫ్టినెంట్ కర్నల్ ఏ.కే. జయంత మాట్లాడుతూ విద్యార్థుల్లో విపత్తుల నిర్వహణపై అవగాహన పెంపొందిం చడానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించి, వాటిని సమయానికి అమలు చేయడం అవసరమని అన్నారు. ఇలా చేయడం ద్వారా విద్యార్థులలో బాధ్యతా భావం మరియు సేవాస్ఫూర్తి మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. యువ ఆపదమిత్ర పథకం ద్వారా కేడెట్లకు వివిధ విపత్తులపై విస్తృత అవగాహన కల్పించబడుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాము నేర్చుకున్న విషయాలను ఇతరులకు కూడా తెలియజేసి సమాజంలో చైతన్యం తీసుకురావాలని కోరారు.అలాగే, విపత్తుల నిర్వహణ చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, అందులోని మార్గదర్శకాలను సక్రమంగా అమలు చేస్తే విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవడమే కాకుండా, వాటిని నివారించగలమని వివరించారు.ఈ శిబిరంలో భాగంగా లోయర్ మనేర్ డ్యామ్ వద్ద వరద పరిస్థితుల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ప్రాయోగిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాటర్ రెస్క్యూ టెక్నిక్స్, పడవల నిర్వహణ పై జిల్లా అగ్నిమాపక అధికారి ఎం. శ్రీనివాస్ రెడ్డి , స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజ్‌కుమార్ (కరీంనగర్), స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేందర్ (సిరిసిల్ల) మార్గదర్శకత్వంలో ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9వ తెలంగాణ బెటాలియన్ ఎన్సీసీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ వి. కృష్ణ, అధికారులు, కేడెట్లు పాల్గొన్నారు.

# తాగు నీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు

**● నగర పాలక ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించిన మేయర్ మహంకాళి**



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** వేసవిలో నీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వేసవి కాలంలో నీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడానికి నిధుల మంజూరుకై అంచనాలు తయారు చేసి సకాలంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఇటీవలి కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రథమ ప్రాధాన్యతగా పరిష్కరించాలని అన్నారు. వీధి దీపాల నిర్వహణకు సంబంధించి ఎనర్జీ సేవింగ్ పై దృష్టి సారించాలని అన్నారు. వాహన మరమ్మత్తులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి శానిటేషన్ సమస్యలను సత్వరమే పరిష్కరించే ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్.ఇ. గురువీర, ఇ ఇ . పి.వి. రామన్, డి.ఇ లు ఆఫ్తాబ్, శాంతి స్వరూప్, జగదీష్, షాబాజ్, ఎ. ఇ లు జమీల్, తేజస్విని,మీర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# అలుగునూరు ఆలయాల్లో నేడు సీతారాముల కళ్యాణ మహోత్సవం





**తిమ్మాపూర్,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులో నేడు సీతారాముల కళ్యాణం సందర్భంగా శ్రీ శివాలయ భక్తాంజనేయ స్వామి, శ్రీ శివాంజనేయ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాల్లో ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే కల్యాణ మహోత్సవానికి ఆలయ కమిటీలు అన్ని ఏర్పాట్లు చేశారు.వేడుకల్లో శివసత్తుల భక్తి పారవశ్యం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా మారుతుండటంతో శివ--కేశవులు ఒక్కటే అన్న సనాతన ధర్మానికి ఇది ప్రత్యక్ష నిదర్శనంగా భావిస్తూ సీతారాముల కళ్యాణాన్ని తిలకించడంతో కుటుంబ శాంతి,సౌఖ్యం, ఐశ్వర్యం లభిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. కళ్యాణానంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఇరు ఆలయ కమిటీ అధ్యక్షులు సల్ల రవీందర్, కంది రామచంద్రారెడ్డి, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ చైర్మన్ కంది అశోక్ రెడ్డి, డిసిసి కార్యాలయ ఇన్చార్జి గోపు మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కంది లక్ష్మీనారాయణ రెడ్డి, దాసం నాగేందర్, పురంశెట్టి అనోహర్, జాప శ్రీనివాస్ రెడ్డి, జాప రాఘవరెడ్డి, గుడిపాటి లక్ష్మారెడ్డి, బుర్ర కనుకయ్య, పడాల రమేష్, కొమ్మ శ్రీనివాస్, నేరెళ్ళ జంపయ్య, పరాంకుశం చందు, సిల్ల రాయమల్లు,సాజిద్,కొమ్మ నర్సయ్య ఏర్పాట్ల పర్యవేక్షణలో పాల్గొన్నారు.

# మాదారంలో 42 అడుగుల పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన





**పటాన్చెరు(మాదారం), మార్చ్ 26(ది క్రైమ్ న్యూస్ ):** ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో నూతన దేవాలయాల నిర్మాణాలు కీలక పాత్ర పోషిస్తాయని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం గ్రామంలో నిర్మించిన 42 అడుగుల పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక రామాలయం దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పటాన్చెరు నియోజకవర్గంలోనే అతిపెద్ద పంచముఖి హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల విగ్రహ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ గడ్డె సుష్మా గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, విగ్రహ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఖని జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అవుట్ పేషెంట్ విభాగాలను, క్రిటికల్ కేర్ సెంటర్, ఎస్.ఎన్.సి.యూ, ఎక్స్ రే ఏరియా, అల్ట్రా సౌండ్, చిన్న పిల్లల విభాగం, ఫిజియోథెరపీ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆసుపత్రికి అవసరమైన పరికరాల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఆసుపత్రిలో అదనంగా ఒక ఎక్స్ రే మేషిన్, అల్ట్రా సౌండ్ ఏర్పాటు చేయాలని, ఫిజియోథెరపీ నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామక చేపట్టాలని అన్నారు. సదరం విభాగంలో చేసిన ఏర్పాట్ల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి న్యూ బ్లాక్ లో అవుట్ పేషంట్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు సకాలంలో విదుదలకు హాజరవుతూ రోగులకు మంచి సేవలు అందించాలని సూచించారు.

## ఖని పారిశ్రామిక ప్రాంతంలో నివసించే ఇతర రాష్ట్రాల వారికి కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు అందించాలి

**- తద్వారా సంక్షేమ పథకాలు అందించే వీలుంటుంది**

**- పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ పేరుతో ఇబ్బందులు కలగకుండా చూడాలి - అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గత 50 ఏళ్ల నుంచి కూలీలుగా పనిచేస్తున్న ఒరిస్సా, ఛత్తీస్ గడ్, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన వారికి కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన నిరుపేదలు ఇక్కడి పరిశ్రమలలో ఏళ్ల తరబడి పని చేస్తున్నారని అన్నారు. వారిని గుర్తించి కులం సర్టిఫికెట్లు ఇవ్వడం ద్వారా సంక్షేమ పథకాలు ఇచ్చే వీలుంటుందని అన్నారు. అంతే కాకుండా ఆ కుటుంబాలలో ఉన్న పిల్లలు ఉన్నత చదువులు చదివే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఎన్టీపీసీ పరిశ్రమలోని వివిధ విభాగాలలో వేలాదిమంది కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అయితే వారికి పోలీసు వెరిఫికేషన్ సర్టిఫికెట్ పేరుతో 1500 రూపాయలు వసూలు చేస్తూ నానా రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి వర్కర్స్ విషయంలో అధికారులు దృష్టి సారించాలన్నారు. వారికి నార్మల్ రుసుము చెల్లించే వీలుగా అవకాశం కల్పించాలన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండగలు నిర్వహించుకోవాలి

**- డీసీపీ భూక్య రామ్ రెడ్డి**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రశాంత వాతావరణంలో పండగలు నిర్వహించు కోవాలని పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించే శోభాయాత్ర దృష్ట్యా పెద్దపల్లి డీసీపీ భూక్య రాంరెడ్డి గురువారం ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ తో కలిసి అన్ని మతాల పెద్ద మనుషులతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ భూక్య రామ్ రెడ్డి మాట్లాడుతూ అన్ని మతాల పండగలను అన్నదమ్ముల వలె కలిసి నిర్వహించు కోవాలని, ఎలాంటి గొడవలకు తావు లేకుండా సోదర భావంతో పరస్పర సహకారం అందించుకుంటూ పండగలను సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ప్రవీణ్ కుమార్, ఎస్సై జె లక్ష్మణ్ కుమార్, పట్టణంలోని అన్ని మతాల పెద్దమనుషులు, ప్రముఖులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెంజర్లకు కార్యదర్శి అచ్చిండోచ్.....!

**మానకొండూర్, మార్చి26(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలో వివాదాలకు చిరునామాగా పేరొందిన చెంజర్ల గ్రామ పంచాయతీకీ గతకొంత కాలంగా సరైన కార్యదర్శి లేక గ్రామస్తులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామంలోని చోటా,మోటా నాయకుల హుందాతనం,ఒకరంటే ఒకరికి పడక సమస్యల పరిష్కారానికి సహకరించ కపోవడంతో ఏ కార్యదర్శి విధుల్లో చేరినా చెంజర్ల అంటేనే తలనొప్పి అనే విధంగా కార్యదర్శులు మారుతూ గ్రామంలో సమస్యలు కుప్పలు తెప్పలుగా నిలిచిపోయాయి.గత కొన్ని నెలలుగా కొండపల్కల కార్యదర్శి మహితాబ్ ను ఇంచార్జ్ కార్యదర్శిగా అధికారులు నియమించినప్పటికీ కార్యదర్శి మహితాబ్ కార్యాలయంలో సరిగ్గా అందుబాటులో ఉండక పోవడంతో తమ సమస్యల పరిష్కారంపై గ్రామస్తులు ఆవేదన చెందారు. ఎట్టకేలకు గత రెండు రోజుల క్రితం చెంజర్లకు కార్యదర్శిగా ఆర్.శ్రీనివాస్ రెడ్డిని అధికారులు నియమించడంతో రెండు రోజుల గ్రామంలోని సమస్యలను పరిశీలించి గురువారం ఓ సమస్య పరిష్కారానికి మొట్టమొదటి సంతకం చేసి కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి పూర్తి భాద్యతలు చేపట్టారు.

# మట్టిలో దాగిన మహాదేవి.. వాగులో వెలసిన నాగశక్తి

**● 20 ఏళ్ల క్రితం భారీ వర్షానికి దొరికిన నాగదేవత విగ్రహం ● దర్శిస్తే మార్పు ఖాయమని భక్తుల విశ్వాసం ● మొక్కితే ఫలితం.. నమ్మితే నిర్ధారణ ● సంతానం లేని దంపతులకు వరప్రదాయని ● గూడెం నాగదేవత మహిమలపై ది క్రైమ్ న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం మీకోసం...**

**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గూడెం గ్రామం. ఒక మారుమూల సాధారణ పల్లె. కానీ ఈరోజు అనేకమంది భక్తులకు దారి చూపిస్తోంది. కారణం గ్రామ సరిహద్దులో ఉన్న నక్కల వాగు ఒడ్డున వెలసిన నాగులమ్మ (నాగదేవత) మహిమ.

సుమారు 20 ఏళ్ల క్రితం భారీ వర్షాలతో నక్కల వాగు ఉప్పొంగి అడుగున ఉన్న మట్టి, ఇసుక కోతకు గురైంది. పొలాలకు వెళ్తున్న రైతులకు ఒక పొడవాటి రాయి కనిపించింది. బయటకు తీస్తే దానిపై చెక్కబడి ఉన్న నాగదేవత రూపం దర్శనమిచ్చి వారిని ఆశ్చర్యపరిచింది. అది యాదృచ్ఛికం కాదు ఆవిర్భావం. మట్టిలో దాగి ఉన్న విశ్వాసం బయటపడిన క్షణం. ఆ తరువాత ఒడ్డున ఉంచిన ఆ విగ్రహం కాలగర్భంలో కలిసిపోయేలా కనిపించింది.

కానీ భక్తి నిద్రపోలేదు. 20 ఏళ్ల పాటు మౌనంగా ఉన్న ఆశక్తి కొందరు భక్తుల సంకల్పంతో ఒక్కసారిగా మేల్కొన్నది. ప్రతిష్ట,చిన్నపాటి నీడతో వాతావరణం మారిపోయింది. ఆమె మహిమలు మాటలతో కాదు జరిగిన సంఘటనలతో వాయువేగంతో వ్యాపిస్తున్నాయి.జనాల నమ్మకం చుట్టుపక్కల గ్రామాల్లో వేగంగా వ్యాపించింది. ఎక్కడో ఒక మూలలో ఉన్న రాయి.. ఇప్పుడు వేలాది భక్తులకు ఆశ్రయం అయింది.

ఏళ్ల తరబడి సంతానం కోసం ఎదురుచూస్తున్న దంపతులకు గూడెం నాగులమ్మ తల్లి సంతాన లక్ష్మి గా వరాలిస్తున్నది. పెళ్లి కోసం ఎదురు చూస్తున్న యువతీ -యువకులు , జీవితంలో మార్పు కోరుకునే వ్యక్తులు అందరూ ఇప్పుడు ఒకే మాట చెబుతున్నారు- గూడెం నాగులమ్మకు మొక్కితే ఖాళీ చేతులతో వెళ్ళము అని. ఏడాది లోపు వాళ్ళ



గూడెం రైతులకు వాగులో దొరికిన నాగమ్మ విగ్రహం

కోరిన కోరికలు నెరవేరుతున్నాయి. ఇది ప్రచారం కాదు అనుభవం అంటున్నారు.

కోరికలు తీరిన వారే దాతలుగా ముందుకు వస్తున్నారు. ఒకరు నీడను కల్పిస్తే మరొకరు గోడను కడుతున్నారు. ఒకరు నిత్య దీపారాధన కొరకు నూనె ఇస్తే మరొకరు మండపం కట్టడానికి ముందుకు వస్తున్నారు. ఊరికి దూరంగా ఉండడం వల్ల అక్కడికి విద్యుత్ సదుపాయం లేకపోవడంతో కోరిక ఫలించిన ఓ భక్తుడు సోలార్ దీపాన్ని ఏర్పాటు చేశాడు. ఇలా భక్తుల చేతుల్లో నాగులమ్మ దేవాలయం రూపుదిద్దుకుంటోంది.

మట్టిలో దొరికిన విగ్రహం ఇప్పుడు వేల హృదయాల్లో వెలిగే విశ్వాస దీపం అయింది. భక్తి -వరం- కృతజ్ఞత -అభివృద్ధి అనే చక్రం గూడెం నాగులమ్మ వద్ద స్పష్టంగా కనిపిస్తున్నది. నాగులమ్మ మహిమతో కోరికలు తీరిన వాళ్లు మళ్లీ అదే ఆలయానికి వచ్చి తమ వంతు సహాయం అందిస్తున్నారు. మొక్కితే ఫలితం - నమ్మితే భరోసా ఇస్తూ గూడెం నాగులమ్మ భక్తుల జీవితాల్లో వెలుగులు నింపే నాగదేవతగా వాళ్ల హృదయాల్లో స్థానం సంపాదించుకుంటున్నది.

సంతానం కోసం విసిగిపోయి ఏడ్చిన దంపతుల కళ్ళల్లో నవ్వు కనిపిస్తున్నది, పెళ్లి కోసం ఎదురుచూసిన వారికి ముహూర్తాలు కుదురుతున్నాయి, సమస్యలతో చితికి పోతున్న వారికి మార్గం దొరుకుతున్నది.. ఇవి కథలు కావు ఇక్కడికి వచ్చిన భక్తులు వినిపించే నిజాలు.

ఈ ఆలయం దగ్గర పెద్దగా హడావిడి ఉండదు, భారీ గోపురాలు- కట్టడాలు లేవు కానీ ఉన్నది ఒకటే భక్తుల మనసుల్లో చెరగని విశ్వాసం. మట్టిలో దొరికిన విగ్రహం.. ఇప్పుడు వేల హృదయాల్లో విశ్వాస దీపం. మెల్లమెల్లగా నాగులమ్మ మహిమ చుట్టుపక్కల గ్రామాలకు పాకడంతో భక్తులు వెల్లువలా వస్తున్నారు. రేపు ఇదే స్థలం ఒక పెద్ద యాత్ర స్థలంగా మారినా ఆశ్చర్యం లేదు. అందుకు కావాల్సింది ఒక్కటే అందరి భాగస్వామ్యం. ఈ మహిమను మరింత దూరం తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిది. దేవాలయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి చేయూత అవసరం.

# పండిత దీనదయాల్ సిద్ధాంతమే దేశానికి శ్రీరామరక్ష...

**● క్షేత్రస్థాయిలో బిజెపి కార్యకర్త పనిచేయాలి ● బిజెపి నేతలు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, పల్లె సదానందం**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కొందరు మరణించేవరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారని ఇందులో రెండవ కోవకు చెందినవారు పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ అని భారతీయ జనతా పార్టీ ప్రశిక్షణా మహా అభియాన్ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ గొట్టెముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. గురువారం నందన గార్డెనులో జరిగిన పెద్దపల్లి, ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండల కార్యకర్తల శిక్షణా కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏకాత్మతా మానవతావాదం అనే సిద్ధాంతాన్ని రూపొందించి, భారతీయ జనతా పార్టీ ఆవిర్భావానికి శ్రీకారం చుట్టిన పండిత దీనదయాల్ ఉపాధ్యాయ జీవితం నేటి కార్యకర్తలకు అనుసరణీయమన్నారు. ప్రతీ కార్యకర్త క్షేత్రస్థాయిలో నిబద్ధతతో పనిచేస్తే మంచి ఫలితాలను సాధించవచ్చునని అభిప్రాయపడ్డారు. తెలంగాణా రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజా వ్యతిరేక పరిపాలన కొనసాగుందన్న ఆయన, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను సమర్థవంతంగా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేసే బాధ్యతను సంభంధిత నాయకులు స్వీకరించాలని సూచించారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నాటికి బిజెపి జెండా విజయకేతనం ఎగురవేసేలా కష్టపడాలని సురేష్ రెడ్డి కోరారు. ఈ శిక్షణా తరగతుల్లో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, నాయకులు నాగపురి రాజమౌళి, కడారి అశోక్ రావు, నల్లా మనోహర్ రెడ్డి, ఠాకూర్ రాంసింగ్, బెజ్జంకి దిలీప్, పోల్సాని సంపత్ రావు, శనిగరపు రమేష్, భూషణవేని



శ్రీనివాస్ గౌడ్, వేల్పుల రమేష్, పెంజర్ల రాకేష్, కావేటి రాజగోపాల్, మౌరం నర్సింగ్, తంగెడ రాజేశ్వరరావు, అమరగాని ప్రదీప్, మొండెద్దుల జగన్, రేవెల్లి సందీప్, తిరుపతి, గుడ్ల సతీష్, గాదాసి సతీష్, కుక్క పల్లవి, జ్యోత్స్న, పూదరి హరీష్, బొడ్డుపల్లి అంజి, వేల్పుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఈర్ల సమ్మయ్యకు తెలంగాణ సేవారత్న పురస్కారం

**● విద్యా, సామాజిక, సాహిత్య రంగాల్లో ఈర్ల సమ్మయ్య కృషికి దక్కిన అరుదైన గౌరవం**

**● వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధుల చేతుల మీదుగా పురస్కారం అందజేత**

**సుల్తానాబాద్, మార్చి 26(ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య 2026 సంవత్సరానికి గాను వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ వారి "తెలంగాణ సేవారత్న' జాతీయ అవార్డు" అందుకున్నారు. ఈ మేరకు ఆయన గురువారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డును స్వీకరిరించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ 33వ వార్షికోత్సవం సందర్భంగా ఈ అవార్డు ను అందజేశారు. వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధులు ఈర్ల సమ్మయ్యకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం, జ్ఞాపిక, అవార్డు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్యను వారు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యా, సాహిత్య, సామాజిక రంగాల్లో ఈర్ల సమ్మయ్య చేస్తున్న సేవలను సంస్థ ప్రతినిధులు కొనియాడారు. ఈర్ల సమ్మయ్య మునుముందు మరెన్నో పురస్కారాలు అందుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈర్ల సమ్మయ్య విద్యా, సామాజిక, సాహిత్య రంగాల్లో విశేషంగా సేవ చేస్తున్నందుకు గాను ఈ 'సేవారత్న అవార్డు' అందజేశామని వారు తెలియజేశారు. ఈర్ల సమ్మయ్య పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం, తారుపల్లి గ్రామానికి చెందినవారు. ఈయన శ్రీరాంపూర్, శ్రీరాంపూర్ ఎస్సీ కాలనీ, ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసి, ఆ పాఠశాలల్లో అనేకమైన విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ఆ పాఠశాలలను అత్యద్భుతంగా తీర్చిదిద్దరమే కాకుండా అక్కడి పిల్లల్ని రాష్ట్రస్థాయిలో వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచేలా తర్ఫీదునిచ్చారు. ప్రస్తుతం ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ పాఠశాలను, పిల్లల్ని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. పిల్లల్లో శాస్త్రీయభావనలు పెంపొందించడమే కాకుండా ఉత్తమ విద్యార్థినీ, విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ, అందరి మన్ననలు పొందుతున్నారు. వారి సేవలను గుర్తించిన వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ సంస్థ ఈర్ల సమ్మయ్యను ఈ అవార్డు అందజేసి సత్కరించింది. విద్యారంగంలో సేవలు ఈర్ల సమ్మయ్య అంకిత భావంతో పని చేస్తూ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. విద్యా సంబంధమైన అనేక వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తూ పిల్లల సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు. తాను పని చేస్తున్న పాఠశాలల గ్రామాల్లో డ్రాపవుట్స్ పిల్లలు లేకుండా చేయడమే కాకుండా, మధ్యలో బడి మానివేసిన పిల్లల్ని మోటివేషన్ చేస్తూ వారు చదువు కొనసాగించేలా చేస్తున్నారు. ఆడపిల్లలు మధ్యలో బడి మానివేయకుండా ఉండేందుకు వారిని కేజీబీవీ, మోడల్ స్కూల్, ప్రభుత్వ గురుకుల పాఠశాలల హాస్టళ్ళలో, బాలురను ప్రభుత్వ వసతి గృహాల్లో జాయిన్ చేయిస్తున్నారు. విద్యా ప్రాముఖ్యతను వివరిస్తూ పిల్లలు చదువుపై ఆసక్తిని పెంపొందించుకునేలా మోటివేషన్ చేస్తున్నారు. పిల్లల్లో ఉన్న అంతర్గత శక్తులను వెలికితీసి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారు. తాను పని చేస్తున్న పాఠశాలల్లో విద్యార్థుల ప్రయోజనం కోసం ప్రభుత్వం, దాతల సహకారంతో పాఠశాలల్లో మౌలిక, భౌతిక వసతులను కల్పిస్తున్నారు. తన సొంత డబ్బులు లక్షలాది రూపాయలు పాఠశాలల అభివృద్ధికి, పిల్లల సర్వతోముకాభివృద్ధికి వెచ్చిస్తూ వాటిని అద్భుతంగా తయారు చేస్తున్నారు. పిల్లల విద్యాభివృద్ధి కోసం అదనపు సమయం కేటాయిస్తూ ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. వయోజనులను చైతన్య పరిచి ఓపెన్ స్కూల్ విధానంలో చదువుకునేలా



ప్రోత్సాహస్తున్నారు. సాహిత్య రంగంలో సేవలుఈర్ల సమ్మయ్య సాహిత్య రంగంలో విశేషంగా సేవలు అందిస్తున్నారు. సాహిత్యం ద్వారా కూడా సామాజిక మార్పులు తీసుకురావాలనే సదుద్దేశంతో సాహిత్య సేవ చేస్తున్నారు. 'మధురిమలు' అనే నూతన తెలుగు లఘు కవితా ప్రక్రియను ప్రారంభించి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని రచయితలు, కవులతోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోని తెలుగు వారిచేత రచనలు చేయిస్తూ, సామాజిక మార్పుకు కోసం విశేషంగా కృషి చేస్తున్నారు. మేఘనా సాహితీ కళావేదిక ద్వారా ఆన్లైన్లో మధుర కవిభూషణ, మధుర కవివిభూషణ, సహస్ర మధుర కవిభూషణ, సహస్ర మధుర కవి విభూషణ పురస్కారాలను అందజేస్తూ కవులు, రచయితలను ప్రోత్సహిస్తున్నారు. 'బాల వికాస తరంగిణి' ద్వారా బాల సాహిత్యానికి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. బాలల విద్యా వికాసానికి తోడ్పాటునందిస్తున్నారు. బాల కవులను ప్రోత్సహిస్తున్నారు. సామాజిక రంగం సేవలు ఈర్ల సమ్మయ్య పేద ప్రజలు, నిరాశ్రయులు, ఆపదలో ఉన్న వారిని ఆదుకొంటూ పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు పండ్లు, పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. గతంలో కరోనా వ్యాధి బారిన పడిన వారికి మాస్కులు, పండ్లు, పౌష్టికాహారాన్ని ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబంలో కుటుంబ యజమాని మరణించిన సందర్భంలో ఆ కుటుంబానికి వస్తు రూపేణా, ఆర్థికంగా సాయం చేస్తూ వారిని ఆదుకుంటున్నారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలు స్టడీ మెటీరియల్ కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్న వారికి స్టడీ మెటీరియల్, ఇతర విద్యాసామాగ్రిని అందజేస్తున్నారు. పేదపిల్లల విద్యాభ్యాసం కోసం విశేషంగా కృషి చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి పేదవారికి వివరిస్తూ, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నారు. తనకు 'తెలంగాణ సేవారత్న జాతీయ పురస్కారం' రావడం పట్ల ఈర్ల సమ్మయ్య మిక్కిలి ఆనందం వ్యక్తం చేశారు. తాను వివిధ రంగాల్లో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డును అందజేసిన వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈర్ల సమ్మయ్యకు 'తెలంగాణ సేవారత్న పురస్కారం' రావడం పట్ల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభి లాషులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# మున్సిపల్ కేంద్రంలో సీతారాముల కల్యాణోత్సవం

**- ఎమ్మెల్యే జీఎంఆర్, ఎంపీ రఘునందన్‌కి ఆహ్వానం**

**- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్**



**పటాన్చెరు, మార్చ్ 26(ది క్రైమ్ న్యూస్):** మండల కేంద్రమైన గుమ్మడిదల మున్సిపాలిటీలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ కల్యాణ రామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించనున్న సీతారాముల కల్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. నేడు జరిగే ఈ వేడుకలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ,మెదక్ ఎంపీ రఘునందన్ రావును మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి కల్యాణోత్సవ ఆహ్వాన పత్రికలను అందజేశారు. లోకక్షేమం కోసం నిర్వహించే ఈ కళ్యానోత్సవనికి హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రజాప్రతినిధులు ఆహ్వానాన్ని స్వీకరించి వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పడమటి లక్ష్మారెడ్డి, వెంకట్రాం రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# జనాల నుండి చందాలు.... "డిబిఎల్" కంపెనీ చిత్రాలు

**మానకొండూర్, మార్చి26(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల పరిదిలో జరుగుతున్న నాలుగు వరుసల జాతీయ రహదారి పనుల్లో "డిబిఎల్" కంపెనీ సిబ్బంది వ్యవహారంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మండల కేంద్రం నుండి వరంగల్ వరకు నిర్మిస్తున్న రహదారి నిర్మాణ పనుల్లో దుద్దెనపల్లి వద్ద దారికి అనుకుని ఉన్న బోర్లు,ఇండ్లకు చందాలు తీసుకుంటూ ఇచ్చిన ప్రదేశంలో ఒకలాగా ఇవ్వని ప్రదేశంలో విద్యుత్ తీగలు కిందకు వేలాడేలా చేస్తూ డిబిఎల్ కంపెనీ సూపర్వైజర్లు గ్రామ ప్రజలకు సమస్యలు సృష్టిస్తున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. దారిని అనుకుని నాలుగు ఫీట్లతో



డ్రైనేజీ నిర్మిస్తుండగా దుద్దెనపల్లిలో మాత్రం రెండు ఫీట్లతోనే నిర్మిస్తున్నారని,దీని వల్ల భవిష్యత్తులో సమస్యలు ఏర్పడే పరిస్థితి వస్తుందని ప్రజలు మండిపడుతున్నారు.సంభందిత అధికారులు తక్షణమే స్పందించి దుద్దెనవల్లిలో జరుగుతున్న రహదారి పనుల నాణ్యతా ప్రమాణాలు, అవకతవకలనీ పరిశీలించి చందాల పేరుతో దోపిడిలకు పాల్పడుతున్న డిబిఎల్ కంపెనీ సూపర్వైజర్లపై తగిన చర్యలు తీసుకోవాలని బాధిత ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడికి జాతీయ పురస్కారం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** విద్యారంగంలో రాణిస్తూనే పలు సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న పెద్దపల్లి జిల్లా రామగుండం మండలంకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు గూళ్ళ అంజన్ కుమార్ కు ప్రొఫెసర్ జయశంకర్ జీవన సౌఫల్య జాతీయ పురస్కారాన్ని ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు.వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ వసుంధర విజ్ఞాన వికాస మండలి 33వ వార్షికోత్సవ కార్యక్రమంలో తెలంగాణ భాష శాశ్వత శాఖ తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో హైదరాబాద్ రవీంద్రభారతిలో గురువారం ఈ అవార్డును ప్రధానం చేశారు. గూళ్ల అంజన్ కుమార్ తెలంగాణ జీవశాస్త్ర ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా, నేషనల్ గ్రీన్ క్రాప్స్ జిల్లా కోఆర్డినేటర్ గా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా, సామాజిక సేవా కార్యకర్తగా, ఆల్ గవర్నమెంట్ ఎలక్షన్లలో మాస్టర్ ట్రైనర్ గా, నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ బ్రాండ్ అంబాసిడర్ గా, జిల్లా ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ స్టూడెంట్ మోటివేటర్ గా ఉత్తమ సేవలు అందిస్తున్నారు. జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు ఆంజన్ కుమార్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా వ్యతిరేక పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయదు: ప్రణవ్

- డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం
- ఇప్పటికే మంత్రులకు ఉన్నత అధికారుల దృష్టికి ఈ సమస్యపై వివరణ.
- త్వరలో సీఎంను కలుస్తా..శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా.





**హుజురాబాద్ మార్చి 26 (ది క్రైమ్ న్యూస్):** ప్రజా వ్యతిరేక పనులను కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏరోజు చేయబోదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గత మూడు రోజులుగా డంపింగ్ యార్డ్ రద్దు కోసం అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలకు సంఘీభావం తెలుపుతూ గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన నిరసన దీక్షలో ఆయన పాల్గొన్నారు.కాసేపు వారితో కలిసి దీక్షస్థలిపై కూర్చున్నారు.ఈ సమస్యకు ప్రణవ్ వారధిగా ఉండి పరిష్కారం చూపెట్టాలని అఖిలపక్ష నాయకులు కోరారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ పెద్దలకు ఈ సమస్యపై వివరించామని ప్రజలకు హాని చేసే ఏ పనిని అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒప్పుకోదని,డంపింగ్ యార్డు వలన ప్రజలకు తలెత్తే సమస్యలను అధికారులకు వివరించామని,వివిధ కార్పొరేషన్,మున్సిపల్ నుండి వచ్చే చెత్త వలన చెడు పరిమాణాలు ఎదురవుతాయని అన్నారు.హుజూరాబాద్ డంపింగ్ యార్డు వద్దని జనాలు నివాసం లేని చోట నిర్మించుకోవాలని సూచించమని అన్నారు.ఈ ప్రతిపాదన 2022 లోనే చేశారని అప్పుడే అప్పటి నాయకులు అడ్డుకుంటే ఈ పరిస్థితి ఉండబోయేదని అన్నారు.ఈ సమస్య పార్టీలకు అతీతంగా సామరస్యంగా హుజూరాబాద్ భవిష్యత్ కోసం కృషి చేయాలని,దీనికోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలుస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బడ్జెట్ పై ప్రత్యేక కౌన్సిల్ సమావేశం

**సుల్తానాబాద్, మార్చి26(ది క్రైమ్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో 2026 -27 ఆర్థిక సంవత్సరపు చిత్తూ అంచన బడ్జెట్ , 2025-26 ఆర్థిక సంవత్సరపు సవరణ అంచనా బడ్జెట్ పై ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహించనైనది. ఇందులో భాగంగా 2026-27 సంవత్సరపు మొత్తం అంచనా ఆదాయం రూ.12 కోట్ల 54 లక్షల 20 వేలు , 2026-27 మొత్తం అంచనా వ్యయము రూ.12 కోట్ల 36 లక్షల 50 వేల రూపాయల బడ్జెట్ పై కౌన్సిల్ సభ్యులు సుదీర్ఘంగా చర్చించి ఆమోదించినారు. తదుపరి మధ్యాహ్నం 2 గంటలకు కౌన్సిల్ సాధారణ సమావేశం కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనైనది ఈ సమావేశంలో 29 అంశాలపై చర్చించి ఏకగ్రీవముగా ఆమోదించి తీర్మానించినారు ఇందులో భాగంగా రానున్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని పలు వార్డులలో బోర్వెల్ వేయుటకు , పురపాలక సంఘ పరిధిలో నూతనంగా వేసిన రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించడనికి ,ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయుటకు ,వీటితో పాటు పట్టణములో వీధి దీపాలకు సంబంధించిన సమస్యలపై ఇట్టి సమావేశములో పాల్గొన్న ఎన్ పిడిసిఎల్ (చీూణజూ) అధికారులకు విద్యుత్ సమస్యలను పరిష్కరించుటకు గాను తెలుపనైనది ఆదేవిధముగా పారిశుధ్య సిబ్బందికి వారి సంక్షేమం ,రక్షణ కోసం సబ్బులు, చెప్పులు, నూనెలు పంపిణీ చేయుటకు గాను ఆమోదించనైనది ఆదేవిధముగా పలు అంశములపై చర్చించి ఏకగ్రీవముగా ఆమోదించి తీర్మానించనైనది . ఇట్టి



సమావేశంలో చైర్మన్ బిరుదు రాధా కృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు శ్రీమతి ఈర్ల స్వరూప, గాజుల రాజమల్లయ్య, కందునూరి సమత, శ్రీమతి గరిగె శోభారాణి, బాకం సాయి కిరణ్, వర ప్రదీప్ ఊట్ల, చింతల రాజు తొర్రికొండ ప్రభాకర్, కల్వల శంకరమ్మ , అమిరిశెట్టి శ్రావణి, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ, గాదాసు మంజుల, మున్సిపల్ అధికారులు చీూణజూ విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ఏర్పాటును విరమించుకోవాలి

## - కందుగుల ఉపసర్పంచ్ మండ సతీష్



**హుజురాబాద్ మార్చి 26 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ మండలం సిర్సపల్లి శివారులో నిర్మించబోయే డంపింగ్ యార్డ్, విద్యుత్ ఉత్పత్తి కర్మాగార ఏర్పాటును తక్షణమే విరమించుకోవాలని కందుగుల ఉపసర్పంచ్ మండ సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గత మూడు రోజులుగా డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసనకు సతీష్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణానికి హాని కలిగించే ఈ ప్రాజెక్టును రద్దు చేయాలన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల సిర్సపల్లితో పాటు చుట్టుపక్కల పది గ్రామాల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో పాటు అనేక రకాల అనారోగ్య సమస్యలకు లోనయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత రైతులు వ్యవసాయ భూములు నష్టపోయే అవకాశం ఉందని, భూసారం తగ్గి పంటల దిగుబడి తగ్గిపోతుందని తెలిపారు. ప్రాజెక్టును తక్షణమే ఆపివేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల అఖిలపక్షల ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సర్పంచులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

## - పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** సర్పంచులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అభిప్రాయపడ్డారు. మండలంలోని పెద్ద మంగ్య తండా సర్పంచ్ జాటోతు రామ్ లాల్ గురువారం పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే యశస్విరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. సర్పంచ్ రామ్ లాల్ ను ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించి అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సర్పంచులు గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు దాతల సహకారంతో గ్రామాలు, తండాల్లో మెరుగైన సౌకర్యాలు సమకూర్చాలన్నారు. ప్రజా ప్రభుత్వం గ్రామాలకు రహదారులు, మంచినీరు, నిరంతర విద్యుత్, పెట్టుబడి సాయం, రైతు బీమా వంటి సౌకర్యాలు కల్పిస్తుందని గుర్తు చేశారు. గ్రామ ప్రథమ పౌరులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి క్షేత్రస్థాయి సమస్యలు పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్‌లకు ఉచిత కంటి పరీక్షలు





**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశానుసారం తొర్రూరు పట్టణ కేంద్రంలో రహదారి భద్రతపై ఆటో, డీసీఎం డ్రైవర్లకు మరియు ద్విచక్ర వాహనదారులకు ఈరోజు ప్రత్యేక అవగాహన సదస్సు (కౌన్సిలింగ్) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిఎస్పీ కృష్ణ కిషోర్ మరియు సిఐ గణేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని డ్రైవర్లకు దిశానిర్దేశం చేశారు. వాహనదారుల చిన్నపాటి నిర్లక్ష్యం అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతుందని, వేగ నియంత్రణ పాటిస్తూ నిబంధనల ప్రకారం వాహనాలు నడపాలని డిఎస్పీ సూచించారు. ప్రయాణికుల ప్రాణాలు మరియు మీ కుటుంబాల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందనే విషయాన్ని ప్రతి డ్రైవర్ గుర్తుంచుకోవాలని అధికారులు కోరారు. డ్రైవింగ్ సమయంలో దృష్టి లోపాలు ప్రమాదాలకు కారణం కాకూడదనే ఉద్దేశంతో, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు మరియు ద్విచక్ర వాహనదారులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. పరీక్షల్లో దృష్టి లోపం ఉన్నట్లు తేలిన డ్రైవర్లకు పోలీస్ శాఖ తరపున తొర్రూర్ లోని సంతోష ఆప్టికల్ ద్వారా హనుమకొండ శరత్ హాస్పిటల్ నుండి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్లు మాట్లాడుతూ.. పోలీస్ శాఖ చూపిన ఈ ఆత్మీయత తమ బాధ్యతను గుర్తు చేసిందని, రహదారి భద్రతపై మరింత అవగాహన కల్పించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, ఆటో యూనియన్ సభ్యులు, ప్రైవేట్ వాహన డ్రైవర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదారంలో 42 అడుగుల పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన





**పటాన్చెరు(మాదారం), మార్చ్ 26(ది క్రైమ్ న్యూస్ ):** ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో నూతన దేవాలయాల నిర్మాణాలు కీలక పాత్ర పోషిస్తాయని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం గ్రామంలో నిర్మించిన 42 అడుగుల పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక రామాలయం దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పటాన్చెరు నియోజకవర్గంలోనే అతిపెద్ద పంచముఖి హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల విగ్రహ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మా గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, విగ్రహ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల మున్సిపాలిటీలో బడ్జెట్ గుట్టు రట్టు?

- గుమ్మడిదల మున్సిపాలిటీ బడ్జెట్ వివాదం
- రహస్య సమావేశాలు - కమిషనర్‌పై పెరుగుతున్న అనుమానాలు - సమాచారం ఇవ్వని కమిషనర్

**పటాన్చెరు(గుమ్మడిదల),మార్చ్ 26(ది క్రైమ్ న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీలో బడ్జెట్ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ప్రజల సొమ్ముతో రూపొందించే బడ్జెట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించకపోవడం, మున్సిపల్ కమిషనర్ వైఖరిపై తీవ్ర అనుమానాలకు దారి తీస్తోంది. పారదర్శకత లేకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం బడ్జెట్ సమావేశాన్ని రహస్యంగా నిర్వహించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తగిన సమాచారం ఇవ్వకుండా గోప్యంగా సమావేశం నిర్వహించడం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. లోపాలను దాచి పెట్టడానికే ఈ చర్యలని ప్రజలు అనుమానిస్తున్నారు. ప్రజల నిధుల వినియోగంపై స్పష్టత లేకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. “ప్రజల సొమ్ముపై పారదర్శకత ఎక్కడ?” అనే ప్రశ్నలు గట్టిగా వినిపిస్తున్నాయి. బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు, ఖర్చుల వివరాలు వెల్లడించకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సమాచార హక్కు చట్టం ద్వారా బడ్జెట్ వివరాలు కోరినా అధికారులు స్పందించకపోవడం మరింత వివాదాస్పదంగా మారింది. ప్రజలకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఉన్న అధికారులే మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోంది. మున్సిపల్ కమిషనర్ వైఖరిపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపించాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. దర్యాప్తు ద్వారానే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయని వారు అంటున్నారు. ప్రజల సొమ్ముపై పూర్తి వివరాలు వెల్లడించి పారదర్శక పాలనను అమలు చేయాలని గుమ్మడిదల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కుమారుడితో కలిసి తల్లి బలవన్మరణం.....!



**ఇల్లంతకుంట, మార్చి26(ది క్రైమ్ న్యూస్):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రంగంపేటలో బుధవారం సాయంత్రం కుమారుడితో కలిసి బావిలోకి దూకి ఓ వివాహిత బలవన్మరణానికి పాల్పడ్డ ఘటన చోటు చేసుకుంది.రంగంపేటకు చెందిన ఎలవేని రేఖ(25)కు ఇల్లంతకుంటకు చెందిన దుర్మట్ల బాబుతో ఐదేండ్ల క్రితం వివాహం కాగా వీరికి విఘ్నేశ్(4)అనే కుమారుడు ఉన్నాడు.భర్త బాబు ఈమధ్య తాగుడుకు బానిసై తనను పట్టించుకోకపోవడంతో ఎనిమిది నెలల నుండి రేఖ రంగంపేటలోని తల్లిగారి ఇంటి వద్దే ఉంటుంది.కాగా జీవితం మీద విరక్తి చెందిన రేఖ బుధవారం సాయంత్రం ఇంటి సమీపంలోని వ్యవసాయ బావిలోకి తన కుమారుడితో కలిసి దూకి ఆత్మహత్యకు పాల్పడగా తల్లి కుమారులిద్దరూ మృతిచెందారు. మృతురాలి తల్లి ఎలవేని రాజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు.

# విద్యుత్ కార్మికులను కన్వర్షన్ చేయాలి




**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ కంపెనీ చైర్మన్ ధరావత్ సికిందర్ డిమాండ్ చేశారు.విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ఆర్టిజన్, అన్ మ్యాన్, స్పాట్ బిల్లర్స్,పీస్ రేట్ కార్మికులు మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సికిందర్ మాట్లాడుతూ ట్రాన్స్కో, జెన్కో, డిస్కంలలో దాదాపు 20 వేల మంది ఆర్టిజన్స్ ఏడేళ్లుగా పని చేస్తున్నారని, అంతకుముందు ఈ కార్మికులందరూ 20 ఏళ్లు కాంట్రాక్టు పద్ధతిలోనే విద్యుత్ సంస్థల్లో పని చేశారని గుర్తు చేశారు. అన్ మ్యాన్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాబట్టి కార్మికుల విద్యార్హతల ఆధారంగా జేఎల్ఎం, జూనియర్ అసిస్టెంట్, సబ్ ఇంజినీర్, ఆఫీస్ సబార్డినేట్ గా కన్వర్షన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ చైర్మన్ పసుపులేటి మధు, కన్వీనర్ బంధారపు శ్రీనివాస్, కో చైర్మన్ పినాగరాజు, కో కన్వీనర్ రమేష్, జి.హరిప్రసాద్, ప్రకాష్, మంద వీరన్న, శ్రీను, వెంకన్న, ఎల్ల గౌడ్, జ్యోతి, సంధ్య, రవీందర్, రవికాంత్, పుల్లయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి: ప్రణవ్

● కళ్యాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు. పట్టువస్త్రాల సమర్పణ ● ఇల్లందకుంట ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించిన ప్రణవ్ ● రైస్ మిల్లర్లు, పారాబాయిల్డ్ మిల్లర్లు,కాటన్ మిల్లర్ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం. వారికి ధన్యవాదాలు తెలిపిన ప్రణవ్ ● భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం





**ఇల్లంతకుంట మార్చి 26 (ది క్రైమ్ న్యూస్):** అపర భద్రాద్రిగా పేరు గాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగే కళ్యాణానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలవపందిళ్ళు,త్రాగు నీటి వసతి కల్పించామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు.గురువారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి,కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్,హుజూరాబాద్ ఆర్డీఓ రమేష్,ఆలయ ఈఓ సుధాకర్,చైర్మెన్ రామారావు, డైరెక్టర్లు,స్థానిక అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కళ్యాణానికి సుమారు లక్ష మంది హాజరవుతారనీ అంచనా వేశామనీ,జమ్మికుంట నుండి ఇల్లందకుంట వరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు.జమ్మికుంట రైస్ మిల్లర్లు,కాటన్ మిల్లర్ల ఆధ్వర్యంలో ఉచిత మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని,భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అన్నదానాన్ని ఏర్పాటు చేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.కళ్యాణానికి మంత్రి పొన్నం హాజరై ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. కళ్యాణానికి వచ్చే వాహనదారులకు పార్కింగ్ సంబంధించి పోలీసు శాఖ అధికారులు ఇప్పటికే మార్కింగ్ ఇచ్చారని అందరి సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం.. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని భక్తులకు ప్రతి సంవత్సరం రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# చర్లపాలెంలో సీసీ కెమెరాల ఏర్పాటు





**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** గ్రామ భద్రతను బలోపేతం చేసే దిశగా చర్లపాలెం గ్రామంలో కీలక నిర్ణయం తీసుకొని ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో శాంతి భద్రతలను పరిరక్షించడం, నేరాలను అరికట్టడం లక్ష్యంగా ఈ చర్య చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తొర్రూర్ ఎస్సై ఉపేందర్, గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్, ఉప సర్పంచ్ జీనుగా రవీందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహించారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల గ్రామంలోని కార్యకలాపాలపై పర్యవేక్షణ సులభమవుతుందని, ఇది ప్రజల్లో బాధ్యతాభావాన్ని పెంచి శాంతియుత వాతావరణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెరటి యాకూబ్ రెడ్డి, బిరెల్లి మహేందర్ రెడ్డి, జీనుగా అనంత రెడ్డి, కాలుసాని సుధాకర్ రెడ్డి, చీకటి అజయ్ గౌడ్, ధర్మారపు శ్రీను, ధర్మారపు నాగయ్య, ధర్మారపు యాకయ్య, పులిగుజ్జ యాకయ్య, గజ్జి యాకన్న, చిట్టి మల్ల కిరణ్, దర్శనాల మహేందర్, నక్క మహేందర్, కర్ర రామ్మోహన్ రెడ్డి, సముద్రాల సోమయ్య, పెరటి గంగాధర్ రెడ్డి, నక్క నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణన కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలి

● భవిష్యత్తు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రణాళికకు గణాంకాలు కీలకం ● జనగణన 2027 హౌస్ లిస్టింగ్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జనగణన కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ ,హౌసింగ్ సెన్సెస్ నిర్వహణ పై సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జనగణన తొలి దశ లో నిర్వహించాల్సిన హౌస్ లిస్టింగ్ కార్యక్రమం నిబంధనలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో పలు మార్లు సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించామని, ఇందులో సమాచారం అందించడం ఐచ్చికమని, కానీ జనగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జనగణన కార్యక్రమంలో సమాచారం ఇవ్వడానికి నిరాకరించినా, తప్పుడు సమాచారం అందించిన చట్టం ప్రకారం కేసు నమోదు చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లకు జనగణన సంబంధించి అన్ని అంశాలలో పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. జనగణన సంబంధించి అధికారులకు ఇచ్చిన మేటీరియల్ ఒకటి రెండు సార్లు చదవాలని అన్నారు.జనగణన సంబంధించి సాఫ్ట్ వేర్ పని తీరు గమనించాలని, ప్రతి ఒక్క అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి వదిలి పెట్టవద్దని అన్నారు. జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. మే 11 నుంచి జనగణన కార్యక్రమం ప్రారంభమై అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిం చేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మండల/ మున్సిపల్/ మున్సిపల్ కార్పోరేషన్ ఎంపీఎస్ ఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల తీర్మానాలు లేకుండా పనులు..

- డ్రైనేజ పరిశుభ్రతకు ఐదు లక్షలు కేటాయింపు..
- వార్డు సభ్యుల విమర్శలు.. పిర్యాదు..



**జగిత్యాల, కొడిమ్యాల (ది క్రైమ్ న్యూస్)::** జగిత్యాల జిల్లా, కొడిమ్యాల గ్రామ పంచాయితీ పరిధిలో తీర్మానాలు లేకుండానే డబ్బులు డ్రా చేస్తున్నారని వార్డు సభ్యులు ఆరోపించారు . గురువారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన వార్డు సభ్యుల సమావేశం అనంతరం పత్రిక ప్రకటన విడుదల చేసారు. గ్రామంలోని మైసమ్మ చెరువు నుండి నాచుపల్లి వెళ్ళేదారిలో బ్రిడ్జి వరకు ఉన్న చిలుక వాగు శుభ్రం చేయడానికి 5 లక్షల 85 వేల రూపాయల డబ్బులను ఎలాంటి తీర్మానాలు లేకుండా డ్రా చేసినట్లు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఇక ముందు గ్రామ పంచాయితీ లో ఎలాంటి అబివృద్ధి పనులు చేయాలన్న పంచాయతీ పాలకవర్గా సభ్యులు లేదా టెండర్ ద్వారా పనులు చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. తీర్మానాన్ని సర్పంచ్. ఈఓ వంశివర్ధన్ కు వినతిపత్రాన్ని అందించినట్లు వార్డు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి గుర్రం నర్సయ్య గౌడ్ .వార్డు సభ్యులు కొలకని మహేందర్. చిట్టిపాక రమేష్.మ్యాక రామ. పర్లపల్లి అఖిల్. రాపర్తి నర్సింగమ్. దుబ్బాక రాదా. రాచకొండ దివ్య. కొండ కృష్ణ వేణి. బోగ గౌతామి. జక్కుల రవి.తదితరులున్నారు.

# మున్సిపల్ పాలకవర్గ అత్యవసర సమావేశం

- 32 అంశాలు ఆమోదించిన పాలకవర్గం..



**జమ్మికుంట మార్చి 26 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పాలకవర్గం అత్యవసర సమావేశం కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ప్రవేశపెట్టిన వేసవి కాలంలో నీటి ఎద్దడిని పరిష్కరించేందుకు బోర్ ల రిపేర్, వాటర్ ట్యాంక్ ల ఏర్పాటు, పారిశుధ్య, వాటర్ సప్లై , ఆఫీస్ సిబ్బంది 2026-27 ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల చెల్లింపు, అన్ని పార్కలలో లైటింగ్ ఏర్పాటు , స్ట్రీట్ లైట్స్ కోనోగోలు , హమాలి సంఘశీ కార్మికులకు టాయిలెట్ బ్లాక్ ఏర్పాటు చేయుట వంటి 32 అంశాలను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్, చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ లు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు తెలిపిన వార్డులలో ఉన్న సమస్యలను, పారిశుధ్య కార్మికులు వార్డుకు ఇద్దరు కాకుండా మూడు వార్డుల కార్మికులను ఒకే సారి గ్యాంగ్ వర్క్ కేటాయించి వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లి, వార్డులలో పేరుకుపోయిన ప్రతి సమస్యను పాలకవర్గం సమక్షంలో పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ ముంతాజ్ అలీ ఎ డి అహ్మద్ , మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జె.ఏ.ఓ. రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, టీపీఓ శ్రీధర్, రాజ్ కుమార్, దీపిక ,సీనియర్ అసిస్టెంట్ వాణి, ఆర్ ఐ భాస్కర్ ఎస్ ఐ మహేష్ , మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు పలువురు పాల్గొన్నారు.

# ఎన్నేండ్లకు ఈ గుంతను పూడ్చుతారో!



**భూపాలపల్లి/కాటారం/మార్చి -26:(ది క్రైమ్ న్యూస్):** కాటారం మండల కేంద్రం గారెపల్లి ప్రధాన చౌరస్తా సమీపంలో గారేపల్లి నుండి మంథని కి వెళ్ళు వైపు రోడ్డుపైన ఉన్న ఒక పెద్ద గుంత. ఇది ఎన్నో ప్రమాదాలకు దారితీస్తుంది. గుంతను తప్పించబోయి ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు? అయితే కానీ మాకేంది? ఏ వాహనం అయితే అదుపుతప్పుతాదో వారే కారకులవుతారు అనే చందంగా ఆర్ అండ్ బి అధికారులు చూచి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇంకో విషయానికొస్తే ఎందరో రాజకీయ నాయకులు వస్తుంటారు పోతుంటారు వారి కండ్లకు కనబడుట లేదా? ఎందుకు ఈ నిర్లక్ష్యం? ఇప్పటికైనా 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లోనైన గుంతను పూడ్చుతారో లేదో వేచి చూడాల్సిందే.

# యాప్ తో సదువురాని రైతులకు ఉపయోగం లేదు




**తిమ్మాపూర్, మార్చి26(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పొరండ్లలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు. చదువురాని వాళ్ళకు యాప్ ద్వారా యూరియా బుకింగ్ విధానంపై రైతులు తమ అభిప్రాయాలను తెలిపారు. సంఘ సభ్యులకు 6శాతం డెవిడెంట్ బోనస్ పంపిణీ చేసి తణాకా పెట్టిన వారికి రుణాలు ఇవ్వాలని సంఘ మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి స్వామి రెడ్డి సూచించారు.నామినేషన్ విధానం లేకుండా రైతుల ద్వారా ఎన్నికలు జరిపి పాలక వర్గాన్ని ఎన్నుకోవాలన్నారు.పొరండ్ల పాఠశాలకు విద్యానిధి అందించాలని నిర్ణయం తీసుకుని తీర్మానం మేరకు బోనస్ పంపిణీ,మార్టిగేజ్ రుణాల చెల్లింపులు చేపడుతామని ప్రత్యేక అధికారి వెంకట శివనాగేంద్ర రెడ్డి తెలిపారు.ఇంచార్జి జమాలుద్దిన్, అక్బర్, సర్పంచ్ అసోద శ్రీనివాస్, ముస్క మోహన్ రెడ్డి, సిఈఓ శ్రీనివాస్,సంఘ మాజీ డైరెక్టర్లు రైతులు సమావేశంలో పాల్గొన్నారు.

# కాటారం డివిజన్ ప్రజలకు నెరవేరేనా బస్టాండ్ కల

- కుప్పలు తెప్పలుగా చౌరస్తాలో వాహనాలు




**భూపాలపల్లి/కాటారం/మార్చి-26(ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం రెవెన్యూ సబ్ డివిజన్ కేంద్రంలో గారెపల్లి ప్రధాన కూడలిలో ఆర్టీసీ బస్సులు మరియు ప్రైవేటు వాహనాలు కుప్పలు తెప్పలుగా జామవుతున్నాయి. ఐదు మండలాలకు సంబంధించిన ప్రజలు, ప్రయాణికులు ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారు. వాహనాల రద్దీతో ఎటువైపు వెళ్ళాలో అర్థం కాక అయోమయం అవుతున్నారు. అంబేద్కర్ విగ్రహం చుట్టూ వివిధ రాజకీయ బ్యానర్లను మరియు ఇంకెలాంటి బ్యానర్లను కూడా పెట్టనివ్వకుండా చూడాలి. వీటి వలన వాహన డ్రైవర్లకు పాదాచారులు కనబడకుండా ఉంటుంది. జిల్లా ట్రాఫిక్ అధికారులు స్పందించి ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, డివిజన్ కేంద్రంగా ఉన్న కాటారంలో ఆర్టీసీ బస్టాండ్ లేకపోవడం దూరదృష్టకరం అని మాట్లాడుకుంటున్న జనం మాటలు ఇవి.

# మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

- తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వల చిక్కుకొని మృతి చెందిన మత్స్య కార్మికుడు కుటుంబాన్ని ఆదుకుంటామని మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు. పట్టణానికి చెందిన మత్స్య కార్మికుడు అలువాల మురళి గురువారం తొర్రూరు పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లి వల చిక్కుకొని మృతిచెందగా మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, స్థానిక నాయకులతో కలిసి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి సోదరుడు, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల సోమయ్య, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ చేపల వేటకు వెళ్లి అనేకమంది మత్స్య కార్మికులు బారిన పడుతున్నారని, తొర్రూరు పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లి వలలో చిక్కుకొని ప్రమాదవశాత్తు మురళి మృతి చెందడం బాధాకరమన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి సహకారంతో బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. మత్స్య శాఖ నుంచి పరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్,మాజీ వైస్ చైర్మన్ జీనుగ సురేందర్ రెడ్డి, నాయకులు తాళ్లపల్లి బిక్షం గౌడ్, వెలుగు మహేశ్వరి, చిదురాల రవి, జంజిరాల మనోహర్, తూర్పాటి రాంబాబు, చంటి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ్యజ



## బరువు తగ్గాలనుకుంటున్నారా..? రాత్రి పడుకునే ముందు ఈ 5 డ్రింక్స్ తాగండి..

అనారోగ్యకరమైన జీవనశైలి, ఆహారపు అలవాట్లు కారణంగా చాలామంది అనేక రకాల వ్యాధుల బారిన పడుతున్నారు. గంటల తరబడి కూర్చొని ఆఫీస్ వర్క్ చేయడం, వ్యాయామం లేకపోవడం వల్ల మధుమేహం, గుండె జబ్బులు, ఊబకాయం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. బరువు తగ్గేందుకు జిమ్‌కి వెళ్తున్న, తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకున్న ఫలితం లేకుండాపోతుంది. అయితే రాత్రిపూట కొన్ని ఆరోగ్యకరమైన డ్రింక్స్‌ను తీసుకోవడం వల్ల సులభంగా బరువు తగ్గొచ్చు. అవేంటో ఇప్పుడు చూద్దాం. జీలకర్ర టీ.. జీలకర్ర, పుదీనా, అల్లం కలిపి దాదాపు 10 నిమిషాల పాటు నీటిలో మరిగించాలి. తిన్న అరగంట తర్వాత ఈ డ్రింక్ తాగితే కొవ్వు కరిగిపోతుంది. ఇది జీర్ణవ్యవస్థను కూడా శుభ్రం చేస్తుంది. గ్రీన్ టీ.. గ్రీన్ టీ లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, కాటెచిన్లు జీవక్రియను వేగవంతం చేస్తాయి. దీంతో బరువు తగ్గుతాం. రాత్రిపూట గ్రీన్ టీ తాగితే, నిద్రలోనూ కేలరీలు బర్న్ అవుతాయి. దాల్చిన చెక్క నీరు... దీనిలోని యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెరను నియంత్రిస్తాయి. రాత్రిపూట తాగితే బరువు తగ్గడంలో సహాయపడుతుంది. పుదీనా టీ.. పుదీనా టీ జీర్ణక్రియను మెరుగుపరచడంలో ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా మంచి నిద్రకూ సహాయపడుతుంది. కొవ్వు కరిగిస్తుంది. నిమ్మకాయ నీరు.. రాత్రి భోజనం తర్వాత లేదా నిద్రకు ముందు గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి త్రాగితే శరీరంలోని టాక్సిన్లు బయటికివస్తాయి. జీర్ణక్రియను మెరుగుపడుతుంది. శరీరంలోని కొవ్వును ఇట్టే కరిగిస్తుంది.

## ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదు.. !

సాధారణంగా మనం వంటల్లో ఉపయోగించే ఉల్లిపాయ కేవలం రుచి కోసమే కాదు, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందించే ఒక పోషకాహార గని. దీనిని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు. రోగనిరోధక శక్తి పెంపు: ఉల్లిపాయలో ఉండే విటమిన్ సి మరియు క్వెర్సెటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, తద్వారా జలుబు, దగ్గు వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. %ూశ్రీంశీ =ఝఱ% "అతిగా నిద్రిస్తున్నారా? అయితే ఈ రోగాలకు వెల్కమ్ చెప్పినట్టే " గుండె ఆరోగ్యానికి రక్షణ: ఇది రక్తపోటును నియంత్రించి, చెడు కొలెస్ట్రాల్ (%ూణూ%) స్థాయిలను తగ్గిస్తుంది. దీనిలోని సల్ఫర్ సమ్మేళనాలు రక్తాన్ని పల్చబరచి, రక్తం గడ్డకట్టడాన్ని నివారిస్తాయి, తద్వారా గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. జీర్ణక్రియ మెరుగుదల: ఉల్లిపాయలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీనిలోని ప్రీబయోటిక్స్ పేగులోని మంచి బ్యాక్టీరియా వృద్ధికి తోడ్పడి, ప్రేగు ఆరోగ్యాన్ని కాపాడతాయి. యాంటీ-క్యాన్సర్ లక్షణాలు: క్వెర్సెటిన్ మరియు ఆంథోసైనిన్స్ వంటి సమ్మేళనాలు కొన్ని రకాల క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో



సహాయపడతాయి. ఎముకల ఆరోగ్యం: ఉల్లిపాయలో ఉండే విటమిన్ సి మరియు కాల్షియం ఎముకల సాంద్రతను పెంచి, వాటిని బలోపేతం చేస్తాయి. రక్తంలో చక్కెర నియంత్రణ: డయాబెటిస్ ఉన్నవారికి ఉల్లిపాయ చాలా ప్రయోజనకరం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

# రోజూ చపాతీలు తింటున్నారా, మంచిదేనా - నిపుణుల సూచనలు..!!



ప్రస్తుత కాలంలో జీవన శైలి.. ఆహారపు అలవాట్లలో మార్పు కనిపిస్తోంది. ఎక్కువ మంది రాత్రి వేళ చపాతి తీసుకునేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అధిక బరువుతో నియంత్రణతో పాటుగా అనేక ఆరోగ్య సమస్యలకు చపాతీ ఆహారం మేలు చేస్తుంది. ఇదే సమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవా ల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. చపాతీలతో పాటుగా తీసుకునే కూరల విషయంలోనూ పలు సూచనలు చేసారు. చపాతీలు సాధారణంగా గోధుమపిండితో తయారు చేస్తారు. ఇందులో ఉండే ఫైబర్ ఆరోగ్యానికి మంచిదేనని నిపుణులు చెబుతున్నారు. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుందని, మలబద్ధకాన్ని నివారిస్తుందని, పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇందులో బి1, బి2, బి3, బి6, బి9, ఇ విటమిన్లతో పాటు ఐరన్, కాపర్, మాంగనీస్?, సిలికాన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషియం, అయోడిన్, జింక్, కాల్షియం వంటి ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయని పేర్కొంటున్నారు. దీంతో రోజంతా ఉత్సాహంగా ఉండొచ్చని పేర్కొంటున్నారు. చపాతీలు రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయని, డయాబెటిస్?తో బాధపడుతున్న వారికి లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించా లనుకునే వారికి మంచిది. చపాతీల్లో ఉండే బి విటమిన్లు, జింక్, ఇతర ఖనిజాలు చర్మ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహకరిస్తాయి. చపాతీలు గుండె ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు.

చపాతీ ఆరోగ్యానికి మంచిదే కదా అని ఎక్కువ నూనె, నెయ్యితో చేసుకోవడం వల్ల బాడీలో అనవ సర కొవ్వులు చేరతాయని నిపుణులు చెబుతున్నారు. పుల్కా చేసుకొని తింటే మరీ మంచిదని పేర్కొంటున్నారు. మార్కెట్లో దొరికే పిండిలో మైదా కూడా కలిసి ఉంటుందని, కాబట్టి ముడి గోధుమ లు తీసుకొని స్వయంగా పట్టించుకొని ఆ పిండితో చపాతీ చేసుకుంటే మంచిది. చపాతీ లో కాంబినే షన్ కోసం పప్పు.. బంగాళాదుంప కర్రీ అని కాకుండా అన్ని రకాల కాయగూరలతో చేసిన కూరలు తీసుకోవడం వల్ల పోషకాలన్నీ శరీరానికి అందుతాయని సూచిస్తున్నారు. ఈ క్రమంలో క్యారెట్ ముక్కలు, బీన్స్, పాలకూర వంటి వాటిని ఉడికించి, గోధుమ పిండి కలుపుకొని చపాతీలు చేసు కుంటే అటు రుచికి, ఇటు ఆరోగ్యానికి ఆరోగ్యం. గోధుమపిండికి రాగి పిండి, సోయాబీన్ పిండి, చిరుధాన్యాలతో తయారుచేసిన పిండి వంటివి కూడా కలుపుకొని చపాతీ తయారు చేసుకోవచ్చు.

# చేపలు తింటున్నారా? ఇవి తప్పక తెలుసుకోండి

చేపలు భారతీయ సంప్రదాయ ఆహారంలో ప్రధానమైనవి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు సమృద్ధిగా ఉండే చేపలతో వచ్చే హెల్త్ బెనిఫిట్స్ అన్నీ ఇన్నీ కావు. చేపలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. శరీర వాపును తగ్గిస్తాయి.చేపలు ప్రోటీన్ యొక్క అద్భుతమైన మూలంగా చెప్పవచ్చు. చేపలు కండరాల వృద్ధికి కీలకంగా పని చేస్తాయి. చేపలలో విటమిన్ %ణ% మరియు సెలీనియం వంటి ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాలు ఉంటాయి. ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు చేపలలో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు గుండె సంబంధిత ఆరోగ్యాన్ని నిర్వహించడానికి కీలకమైనవి. తరచూ చేపలను ఆహారంలో భాగంగా చేసుకుంటే ఇవి రక్తపోటును తగ్గించడంలో మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. చేపలను ఆహారంలో తరచుగా తీసుకోవడం మెదడు పనితీరును మెరుగుపరచగలదు. మానసిక ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. ప్రోటీన్ మూలం చేపలు అధిక నాణ్యత గల ప్రోటీన్ మూలం గా చెప్పవచ్చు , కాబట్టి కండరాల నిర్మాణానికి చేపలు బాగా ఉపయోగపడతాయి . ప్రోటీన్ కణజాలాలను మరమ్మతు చేయడానికి మరియు ఎంజైమ్‌లు మరియు హార్మోన్‌లను ఉత్పత్తి చేయడానికి చేపల అవసరం ఉంది. ఆహారంలో చేపలను చేర్చడం అధిక క్యాలరీలు లేకుండా తగినంత ప్రోటీన్ తీసుకునేలా చేస్తుంది. విటమిన్లు మరియు ఖనిజాలు చేపలు విటమిన్ %ణ% వంటి విటమిన్లతో సమృద్ధిగా ఉంటాయి. చేపలలో ఉండే పోషకాలు ఎముకల ఆరోగ్యానికి ముఖ్యమైనది. ఇది సెలీనియంను కూడా కలిగి ఉంటుంది. ఇది కణాలను నష్టం నుండి రక్షించే యాంటీఆక్సిడెంట్. ఈ పోషకాలు మొత్తం ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు తోడ్పడతాయి. %ూశ్రీంశీ =ఝఱ% రీల్స్ అతిగా చూస్తున్నారా? అయితే మీ ఆరోగ్యం ప్రమాదంలో పడినట్టే! సాంస్కృతిక ప్రాముఖ్యత భారతదేశంలో, చేపలకు సాంస్కృతిక ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో ఇది ప్రధానమైన ఆహారంగా చెప్తారు. ఆహారంలో చేపలను చేర్చడం పోషకాహారాన్ని మెరుగుపరచడమే కాకుండా తరాలుగా అందించిన వంటకాల సంప్రదాయాలను కూడా కాపాడుతుంది.



# మార్కెట్

## బాలెనో, ఎర్టిగా వాహనాలు ప్రియం

న్యూఢిల్లీ : మారుతి సుజుకీ..ఎర్టిగా, బాలెనో వాహన ధరలను 1.4 శాతం వరకు పెంచుతున్నట్టు ప్రకటించింది. ఈ రెండు మాడళ్లలో భద్రత ప్రమాణాలను మెరుగుపర్చడంలో భాగంగా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను నెలకొల్పింది. దీంతో వీటి ధరలను పెంచాల్సి వచ్చిందని కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ బాలెనో రూ.6.7 లక్షల నుంచి రూ.9.92 లక్షల లోపు, ఎర్టిగా రూ.8.97 లక్షల నుంచి రూ.13.25 లక్షల లోపు లభించనున్నాయి.

## నిధుల సేకరణలో ఎస్బీఐ

న్యూఢిల్లీ : దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)..ఈక్విటీ, డెబిట్ మార్కెట్ల నుంచి రూ.45 వేల కోట్ల నిధులను సమీకరించాలని యోచిస్తున్నది. దీంట్లో క్యూఐపీ ద్వారా రూ.25 వేల కోట్ల నిధులు కూడా ఉన్నాయి. బుధవారం బ్యాంక్ క్యూఐపీల విక్రయాన్ని ప్రారంభించింది. దీంతోపాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా బాండ్లను విక్రయించడంతో మరో రూ.20 వేల కోట్లను సమీకరించాలని యోచిస్తున్నది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ రూ.15 వేల కోట్లను క్యూఐపీ ద్వారా సేకరించిన విషయం తెలిసిందే.




# 5 వేల మందిని తొలగిస్తున్నాం..
# లేఆఫ్స్ ప్రకటించిన ఇంటెల్




ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా చిప్ తయారీ సంస్థ ఇంటెల్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ వారంలో 5 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. కాగా, ఇంటెల్ 4 వేల మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించనున్నట్లు ఇటీవలే అంచనాలు వెలువడిన విషయం తెలిసిందే. అయితే, 4 వేల మంది కాదని, 5 వేల మందిని తొలగిస్తున్నట్లు సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ వారంలోనే అమెరికా వ్యాప్తంగా తొలగింపులు ఉంటాయని స్పష్టం చేసింది. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా లే ఆఫ్‌లు అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఒరెగాన్, కాలిఫోర్నియాలో ఎక్కువగా తొలగింపులు ఉంటాయని పేర్కొంది. ఇందులో కాలిఫోర్నియా ఆఫీస్ నుంచి 1,935 మంది, ఒరెగాన్ యూనిట్ నుంచి 2,392 మంది తమ ఉద్యోగాలను కోల్పోనున్నట్లు తెలిసింది. అరిజోనా కార్యాలయం నుంచి 696 మందిపై వేటు పడనున్నట్లు సమాచారం. ఈ ఏడాది మార్చిలో ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్-బు టాన్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన ఆధ్వర్యంలో భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్న ఇంటెల్, తన ఉద్యోగుల్లో 20 శాతానికి పైగా తొలగించాలని యోచిస్తోంది. ఇందులో భాగంగానే లేఆఫ్స్‌ను ప్రకటించింది.




## ఐవోబీ వడ్డీరేట్ల తగ్గింపు

చెన్నై : ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్(ఐవోబీ) రుణగ్రహీతలకు శుభవార్తను అందించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని పది బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. తగ్గించిన రేట్లు వెంటనే అమలులోకి రానున్నట్లు బ్యాంక్ వెల్లడించింది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఒక్కరోజు కాలపరిమితి కలిగిన రుణాలపై వడ్డీరేటును 8.25 శాతం నుంచి 8.15 శాతానికి దించిన సంస్థ..నెల రోజుల రుణాలపై ఎంసీఎల్ఆర్ 8.40 శాతానికి తగ్గించింది. అంతకుముందు ఇది 8.50 శాతంగా ఉన్నది. అలాగే మూడు, ఆరు, ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై పది బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో వడ్డీరేట్లు వరుసగా 8.55 శాతం, 8.80 శాతం, 9 శాతానికి దిగొచ్చాయి.

# ఆంధ్రప్రదేశ్

## ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సేవలు...

**స్వీయ ఆదాయ వనరులు పెంచుకోవాలి**

**స్టేషన్ల వద్దకు ఆర్టీసీ సర్వీసులు పొడిగించాలి**

**ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,మార్చి26 : హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఎంఎంటీఎస్‌లో ఏటికేడు ప్రయాణికుల తగ్గుముఖంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎంఎంటీఎస్ సర్వీసులపై శాసనమండలి హాల్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య పెంచడంతో పాటు క్రమంతప్పకుండా సమయ పాలన పాటిస్తూ సర్వీసులు నడపాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్దకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, స్టేషన్లు లోపలికి ఉన్నందున అక్కడకు రాకపోకలు సాగించేందుకు వీలుగా మినీ బస్సులు నడిపే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. మెరుగైన వసతులు ఉన్నప్పుడే ప్రయాణికులు ఎంఎంటీఎస్ వైపు మొగ్గు చూపుతారని సీఎం తెలిపారు. స్వీయ ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రయత్నించాలని అధికారులకు సీఎం సూచించారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంపుతో పాటు ప్రయాణికుల సంఖ్య పెంపు.. వసతులు మెరుగుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఎంఏయూడీ స్పెషల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఆర్ అండ్ బీ వికాస్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హెచ్‌యూఎంటీఏ ఎండీ జీవన్ బాబు, దక్షిణ మధ్య రైల్వే డీసీఎం చరణ్ నాయక్ పాల్గొన్నారు.

## కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ పెరగాలి

**ఇక్కడ పరిశ్రమలు ఉన్నవారు ఇక్కడే వెచ్చించేలా చూడాలి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం.**

హైదరాబాద్,మార్చి26 : తెలంగాణలో కంపెనీ లు,పరిశ్రమలు ఏర్పాటు చేసి సీఎస్ఆర్ ఫండ్స్ వేరే చోట ఖర్చు పెడతానంటే ఎలా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటి వరకు వచ్చిన సీఎస్ ఆర్ ఫండ్స్ మెరుగు గా లేవని అన్నారు. రాష్ట్రానికి మరిన్ని సీఎస్ఆర్ ఫండ్స్ రావాల్సిన అవసరం ఉందన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్ మరిన్ని తెలంగాణ లో ఖర్చు పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సీఎస్ ఆర్ ఫండ్స్ ఎక్కువ ఖర్చు చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం తరపున సత్కరించాలన్నారు. సీఎస్ ఆర్ ఫండ్స్ కోసం వెబ్సైట్ ఏర్పాటు చేయాలి..సీఎస్ఆర్ ఫండ్స్ ను పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి..ఇతర రాష్ట్రాల్లో సీఎస్ఆర్ ఫండ్స్ కోసం అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న సంస్థలు కనీసం 50 శాతం సీఎస్ఆర్ ఫండ్స్ కచ్చితం గా ఇక్కడే ఖర్చు పెట్టాలని, సీఎస్ఆర్ ఫండ్స్ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు,స్పెషల్ సీఎస్ సబ్యసాచి ఘోష్, సిఎంఓ ముఖ్యకార్యదర్శి శేషాద్రి,సిఎంఓ ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి,సిఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్ ,ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## సిఎం రేవంత్ శ్రీరామనవమి శుభాకాంక్షలు

హైదరాబాద్,మార్చి26 : రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి సీతారాముల ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. భద్రాద్రి రామాలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం మాస్టర్ ఎ÷–లాన్ సిద్ధం చేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.351 కోట్లు కేటాయించామన్నారు. భద్రాద్రి శ్రీరాముని క్షేత్ర ప్రాధాన్యం దేశమంతటికీ చాటేలా ఘనంగా నవమి వేడుకలు జరుపుకోవాలన్నారు. భక్తులకు అసౌకర్యం తలెత్తకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## ఎపిలో పెరుగుతున్న ఎండలు

**పలు జిల్లాల్లో వడ గాలులు వీచే ప్రమాదం**

అమరావతి,మార్చి26 : దేశ వ్యాప్తంగా ఎండలు దంచి కొడుతున్నాయి. పలు రాష్ట్రాల్లో 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇక, ఆంధ్రప్రదేశ్‌లోనూ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతూ పోతున్నాయి. మధ్యాహ్నం వేళల్లో వడగాడ్పులు వీస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో రెండు రోజుల పాటు వడగాడ్పులు వీస్తాయని తెలిపింది. శు క్రవారంపార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాలు, పోలవరం జిల్లా చింతూరు..కూనవరం, వరరామచంద్రాపురం, కాకినాడ జిల్లా జగ్గంపేట, తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ, ఎన్టీఆర్ జిల్లా జీ.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో తీవ్ర వడగాల్పులు (09) ప్రభావం చూపే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. శుక్రవారం విజయనగరం జిల్లాలో 4 మండలాలు, పార్వతీపురం మన్యం జిల్లాలో 3 మండలాలు, పోలవరం జిల్లాలోని 3 మండలాలు, కాకినాడ జిల్లాలో ఒక మండలం, తూర్పుగోదావరిలో 2 మండలాలు, ఏలూరులో 4 మండలాలు, కృష్ణాలో 2 మండలాలు, ఎన్టీఆర్‌లో 7 మండలాలు, గుంటూరులో ఒక మండలం, పల్నాడు జిల్లాలోని 5 మండలాల్లో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని వెల్లడించారు. నివారం 90 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందన్నారు. నేడు కడప జిల్లాలోని కమలాపురంలో 40.7 డిగ్రీలు.. అనంతపురం జిల్లాలోని తెరన్నపల్లిలో 40.6 డిగ్రీలు, కృష్ణా జిల్లాలోని పెద్దపారుపూడిలో 40.5 డిగ్రీలు, నంద్యాల జిల్లాలోని కొత్తప్లలెలో 40.4 డిగ్రీలు, కర్నూలు జిల్లాలోని బస్తిపాడులో 40.3 డిగ్రీల చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. ప్రజలు ఎండదెబ్బ తగలకుండా టోపీ, గొడుగు, టవల్, కాటన్ దుస్తులు ఉపయోగించాలని సూచించారు. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. చెవుల్లోకి వేడి గాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలని హెచ్చరించారు.

# మార్కాపురం ప్రమాదంపై మంత్రుల దిగ్భ్రాంతి

**ఈ ఘటన తీవ్రంగా కలచివేసిందన్న డిప్యూటి సిఎం పవన్**

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం**



అమరావతి,మార్చి26 : మార్కాపురం సమీపంలో రాయవరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది ప్రయాణికులు సజీవ దహనమైన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 13 మంది సజీవ దహనం అయ్యారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి కి లోనయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ప్రమాదానికి గల కారణాలను జిల్లా అధికార యంత్రాంగం నుంచి వివరాలు తీసుకున్నానని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా పవన్ కల్యాణ్ తెలిపారు. టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం అత్యంత విషాదకరమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ దుర్ఘటనలో పలువురు సజీవదహనం కావడంపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తక్షణమే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఉన్నతాధికారు లను మంత్రి అదేశించారు. ఈ ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందగానే.. హుటాహుటిన విజయవాడ నుంచి రాయవరానికి హోం మంత్రి అనిత బయలుదేరారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని బాధిత కుటుంబాలకు ఈ సందర్భంగా మంత్రి అనిత భరోసా ఇచ్చారు. ఈ ప్రమాద ఘటన కారణంగా చేపట్టిన సహాయక చర్యలను మంత్రి అనిత ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. రాయవరం వద్ద ప్రమాద ఘటనలో మృతుల ఆత్మలకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. 13 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడంపై విచారం వ్యక్తం చేశారు. బాధిత కటుంబాలకు అండగా ఉంటామన్నారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు సేకరించి.. వాటిని వారి బంధువులకు తెలియపర్చాలని మార్కాపురం జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆదేశించినట్లు తెలిపారు. ప్రయాణాల్లో నిబంధనలు పాటించాలని డ్రైవర్లకు సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలంటూ బస్సు డ్రైవర్లకు స్పష్టం చేశారు. బస్సుల్లో ప్రయాణికులను జాగ్రత్తగా గమ్యస్థానాలకు చేర్చేలా చూడాలని వారిని మంత్రి సవిత కోరారు. సజీవ దహనం ఘటన తీవ్ర ఆవేదనకు గురి చేసిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని జిల్లా అధికారులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. ఘటనాస్థలిలో బాధితులకు సహాయ చర్యలు ముమ్మరం చేయాలని మంత్రి సూచించారు. ఈ ప్రమాద ఘటనపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే అధికారులు, స్థానిక ఎమ్మెల్యేతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను మంత్రి గొట్టిపాటికి అధికారులు వివరించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బస్సులో ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన తన సానుభూతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని మంత్రి గొట్టిపాటి తెలిపారు. టిప్పర్‌ను ఢీకొట్టడంతో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం అత్యంత విషాదకరమని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో పలువురు సజీవదహనం కావడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తక్షణమే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను అదేశించారు. ఈ ప్రమాదానికి గల కారణాలను పూర్తిగా పరిశీలించి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంపై మంత్రి సత్య కుమార్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని.. అందుకోసం వారు చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వైద్య నిపుణులను పంపించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. బాధితులకు భరోసా కల్పించాలని ఉన్నతాధికారులకు మంత్రి సత్య కుమార్ సూచించారు. రోడ్డు ప్రమాదంలో పలువురు మృతి చెందడం ఎంతో బాధ కలిగించిందని టీజీ భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మార్కాపురం జిల్లాలో బస్సు ప్రమాదంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రయాణికులు సజీవ దహనం కావడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని స్పష్టం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. మరికొద్దిసేపటికి స్వస్థలాలకు చేరుకోవాల్సిన ప్రయాణీకులు సజీవ దహనం కావడం మాటలకు అందని విషాదమని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ తెలిపారు. క్షతగాత్రులకు సహకారం అందించాలని ప్రకాశం జిల్లా బీజేపీ నేతలను ఆదేశించామన్నారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నారని.. వారి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వానికి సూచించారు.

## చిన్నారులకు నాణ్యమైన విద్య.. పోషకాహారం

**ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్‌తో రేవంత్ రెడ్డి**

**సమగ్ర మానవాభివృద్ధి అంశంపై సమీక్ష**




హైదరాబాద్,మార్చి26 : రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, పోషకాహారం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి తో ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్ గురువారం భేటీ అయ్యారు. రాష్ట్ర శాసనమండలి హాల్‌లో గురువారం జరిగిన సమావేశంలో పలు అంశాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 0–10 ఏళ్లలోపు పిల్లల్లో పోషకాహారం లోపం.. విద్యాభ్యాసన స్థాయి సామర్థ్యలోపాలకు సంబంధించి పలు నివేదికలను కార్తీక్ మురళీధరన్ సీఎం దృష్టిక తీసుకువచ్చారు. చిన్న వయస్సులో పోషకాహారం లోపంతో భవిష్యత్‌లో తలెత్తే ఆరోగ్య సమస్యలు.. ప్రాథమిక స్థాయిలో సరైన బోధన లభించకపోతే విద్యార్థి భావి జీవితంలో పడే మానసిక వేదనను ఆయన తెలియజేశారు. వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన అంశాలను ఆయన సీఎంకు సూచించారు. ఆయా అంశాలపై తాము ఇప్పటికే ప్రత్యేక శ్రద్ధ పెట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం పెట్టేందుకు బ్జడెట్ లో కేటాయింపులు చేసినట్లు వివరించారు. అంగన్‌వాడీల్లో కార్యకర్తలు, ఆయాలతో పాటు పోషకాహారం అందజేసేందుకు అదనంగా మరొకరిని నియమించాలని కార్తీక్ మురళీధరన్ సూచించారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు పోషకాహారం అందజేసేందుకు పోషణ సఖి పేరుతో మరొకరిని నియమించేందుకు అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు. కార్తీక్ మురళీధరన్ సూచించే అంశాలను కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోని 29 స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం అధికారులకు సూచించారు. కార్తీక్ మురళీధరన్‌తో సమన్వయం చేసుకొని ఈ అంశంపై ప్రత్యేక నివేదిక రూపొందించి సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్, సెర్ప్ సీఈవో దివ్య, డిప్యూటీ సీఎం కార్యదర్శి కృష్ణభాస్కర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రుతి ఓజా, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి పార్టీని వీడడం బాధాకరం

**లోక్‌భవన్‌లో మహాష్టమి వేడుకలు**

**శక్తి స్వరూపిణి అమ్మవారి పూజ**

**పూజలో పాల్గొన్న గవర్నర్ దంపతులు**

హైదరాబాద్,మార్చి26 : శ్రీరామ నవమిని పురస్కరించుకుని చైత్ర నవరాత్రి మహాష్టమి వేడుకలు దివ్యశక్తి ఆరాధనకు ప్రతీక అని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. గురువారం లోక్ భవన్ అధ్వర్యంలో తెలంగాణలో తొలిసారిగా సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో చైత్ర నవరాత్రి మహాష్టమి ఫలహార వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తన సతీమణి జానకి శుక్లా తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. గత 35 సంవత్సరాలుగా తాను ఈ వేడుకల్లో భాగస్వామ్యం అవుతున్నానని, తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తాను, ఈ పవిత్ర వేడుకను తొలిసారిగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లోనూ ఈ వేడుకలు తెలంగాణాలో కొనసాగాలని గవర్నర్ ఆకాంక్షించారు. అమ్మవారి శక్తి స్వరూపమైన దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, మనలోని అజ్ఞానం, అహంకారం, దుర్గుణాలను తొలగించుకోవాలని సూచించారు. ఫలహార దీక్ష కేవలం ఆహార నియమం మాత్రమే కాకుండా, మనస్సు, శరీరం, ఆత్మలను శుద్ధి చేసే ఆధ్యాత్మిక పవిత్ర సాధనమని గవర్నర్ పేర్కొన్నారు. ఈ ఆచారాలు నియమశీలత, సహనం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా సమాజంలో శాంతి, సోదరభావం పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు. పరస్పర గౌరవం, సహకారం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని సూచించారు. చివరిగా, మహాష్టమి సందర్భంగా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. వేడుకలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు,మాజీ గవర్నర్ దత్తాత్రేయ, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మల్కా కొమురయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్,అదనపు డీజీపీ మహేష్ భగవత్,జిల్లా కలెక్టర్ హరి చందన, రాజ్ భవన్ సీనియర్ అధికారులు, ఇతర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు

## పద్దులపై చర్చలకు బదులు గొప్పలా?

**మిషన్ భగీరథ పేరుతో డబ్బు దుబారా**

**దీనిపై ఎక్కడికైనా వెళ్లి పరిశీలిద్దామా**

**సభలో బిఆర్ఎస్ సభ్యుల తీరుపై మండిపడ్డ భట్టి**

హైదరాబాద్,మార్చి26 : బీఆర్ఎస్ శాసనసభ్యులు పద్దులపై చర్చను పక్కనపెట్టి, గత పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలన గురించి గొప్పలు చెప్పుకోవడమే లక్ష్యంగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చురకలంటించారు.. ప్రజా సమస్యలపై చర్చించాల్సింది పోయి గత ప్రభుత్వం గొప్పలు చేసిందని చెప్పడానికి ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీలో మహిళా శిశు సంక్షేమం పంచాయతీరాజ్ పద్దులపై జరుగుతున్న చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. పెళ్లయి బిడ్డ సంకలోకి వచ్చినా కల్యాణ లక్ష్మి చెక్కు అందలేదు' అని ఎమ్మెల్యే సునీత చేసిన వ్యాఖ్యలు వాస్తవమైతే, ఆ ఆలస్యానికి గల కారణాలను ప్రభుత్వం ఖచ్చితంగా పరిశీలిస్తుందన్నారు. సాధారణంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి జాప్యం జరగడం లేదు. ఒకవేళ ఎక్కడైనా ఆలస్యం జరిగితే అది ఎమ్మెల్యే సంతకం లేకపోవడం వల్లో, దరఖాస్తు చేయడంలో జాప్యం వల్లో లేదా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లో జరిగి ఉండవచ్చు. దీనిపై పూర్తి వివరాలను సభ ముందు ఉంచుతాం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రజలకు నీళ్లు ఇవ్వడం కోసం తెచ్చిందా? లేక పైపుల కంపెనీల ప్రయోజనం కోసం తెచ్చిందా అని అన్నారు. ఈ పథకం కోసం దాదాపు రూ. 40 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి, లక్షా 23 వేల కిలోమీటర్ల మేర పైపులు వేశామని లెక్కలు చెప్పారు. కానీ ఎక్కడో దూరం నుంచి నీళ్లు తెచ్చి, ఫిల్టర్ చేసి పంపిణీ చేసే విధానం క్షేత్రస్థాయిలో ఎక్కడా సక్రమంగా అమలు కాలేదన్నారు. తెలంగాణలోని ఏ జిల్లాలో కూడా మిషన్ భగీరథ సక్రమంగా పనిచేయడం లేదు. ఎక్కడ చూసినా పైపుల లీకేజీలు, పగిలిన పైపులతో నీరు వృథా అవుతోంది కానీ ప్రజలకు మాత్రం అందడం లేదన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల నుంచి ఎర్రుపాలెం వరకు వేసిన పైప్‌లైన్ ద్వారా సరిగ్గా నీరు అందిన పరిస్థితి లేదు. కేవలం లీకేజీలు, మరమ్మతులతోనే కాలం గడుస్తోంది. కొత్త పథకం పేరుతో స్థానిక నీటి వనరులను నిర్లక్ష్యం చేయడమే కాకుండా, అప్పటికే పనిచేస్తున్న పాత నీటి పథకాలకు తాళాలు వేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. మిషన్ భగీరథ పనితీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమైతే ఒక కమిటీ వేద్దాం. ఊరూరా తిరిగి నీటి పంపిణీ ఎలా జరుగుతుందో, క్షేత్రస్థాయి వాస్తవాలు ఏంటో ప్రత్యక్షంగా పరిశీలిద్దాం అన్నారు. ప్రతిపక్ష నేతలు సభను, ముఖ్యమంత్రిని మరియు మంత్రులను గౌరవించి మాట్లాడాలి. సభా మర్యాదలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించడం అవసరం అని గుర్తు చేశారు.

## తేనెటీగల దాడితో పరుగులు

**గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి**

నంద్యాల,మార్చి25 : శ్రీశైలం డ్యామ్ వద్ద తీవ్ర విషాదం నెలకొంది. తేనెటీగల దాడిలో ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయారు. పిల్లి వీరస్వామి(52) అనే స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్.. శ్రీశైలం డ్యామ్ వద్ద విధులు నిర్వర్తిస్తున్నారు. విధుల్లో ఉండగా వీరస్వామిపై తేనెటీగలు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాయి. విపరీతంగా కుడుతుండడంతో తప్పించుకునే ప్రయత్నం చేశాడు.. దాడి నుంచి తప్పించుకునే క్రమంలో పరుగులు తీశారు.


క్రైమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




# రామ్‌చరణ్ కంటికి స్వల్ప సర్జరీ

## డాక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన చిరు

'పెద్ది' సినిమా షూటింగ్‌లో యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తుండగా రామ్ చరణ్ కంటికి గాయం కావడంతో, మెగా కుటుంబంతో పాటు అభిమానుల్లోనూ కొంత ఆందోళన నెలకొంది. అయితే, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఈ సర్జరీ విజయవంతమైంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా డాక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ సమయంలో తమకు కలిగిన ఆందోళనను డాక్టర్ తన మాటలతో, పనితనంతో పోగొట్టారని ఆయన వివరించారు.డాక్టర్ సుధాకర్ ప్రసాద్ గారు, చరణ్ కంటికి మీరు ఎంతో నైపుణ్యంతో, సకాలంలో సర్జరీ చేసినందుకు ధన్యవాదాలు. తొలుత మాకు కొంత ఆందోళన కలిగినప్పటికీ.. మీరు చెప్పిన మాటలు మా భయాన్ని పోగొట్టి ధైర్యాన్ని ఇచ్చాయి. సకాలంలో స్పందించి చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు అని చిరంజీవి పేర్కొన్నారు. తండ్రిగా తన కొడుకు ఆరోగ్యం పట్ల ఉన్న శ్రద్ధను, వైద్యుడిపై ఉన్న గౌరవాన్ని ఈ పోస్ట్ ద్వారా చిరంజీవి చాటుకున్నారు. సర్జరీ విజయవంతం కావడంతో రామ్ చరణ్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. డాక్టర్ల సూచనల మేరకు కొద్దిరోజుల విరామం తర్వాత ఆయన తిరిగి 'పెద్ది' షూటింగ్‌లో పాల్గొననున్నారు. అయితే, మెగాస్టార్ స్వయంగా అప్‌డేట్ ఇవ్వడంతో అభిమానులు ఊపిరి పీల్చుకుని, రామ్ చరణ్ త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ విషయంలో ఇప్పటికే పెద్ది టీమ్ కూడా స్పందించింది. చరణ్ తిరిగి షూటింగ్‌లో కూడా పాల్గొనబోతున్నట్టుగా తెలిపింది. గాయం చిన్నదే కావడంతో సినిమా పనులకు పెద్దగా ఆటంకం కలగదని రామ్ చరణ్‌తో పాటు చిత్ర యూనిట్ భావిస్తోంది. ఏప్రిల్ 30న పెద్ది రిలీజ్ కానుండగా.. వీలైనంత త్వరగా షూటింగ్ ఫినిష్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.








### వివక్ అగ్నిహోత్రి మూవీ...


# ఆపరేషన్ సిందూర్

'ది కాశ్మీర్ ఫైల్స్', 'ది వ్యాక్సిన్ వార్' వంటి వివాదస్పాద చిత్రాలతో సంచలనం సృష్టించిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించాడు. 'ఆపరేషన్ సిందూర్' అనే టైటిల్‌తో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం కోసం ఆయన ప్రముఖ నిర్మాత భూషణ్ కుమార్‌తో (టీ-సిరీస్) చేతులు కలిపినట్లు తెలుస్తుంది. ఈ చిత్రం రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ కేజేఎస్ 'టైనీ' ధిల్లాన్ రాసిన పుస్తకం ఆధారంగా తెరకెక్కుతోంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు, భారత సాయుధ దళాలలోని వివిధ విభాగాలు సమన్వయంతో సాగించిన లోతైన పరిశోధనల ఆధారంగా ఈ కథను రూపొందించారు. కేవలం శబ్దం చేయడం కోసం కాకుండా, వాస్తవాలను క్లారిటీతో, సినిమా మాయాజాలంతో ప్రపంచానికి చాటి చెప్పడమే తమ లక్ష్యమని వివేక్ అగ్నిహోత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. పల్లవి జోషి, వివేక్ అగ్నిహోత్రి తమ 'ఐ యామ్ బుద్ధ' ప్రొడక్షన్స్‌పై టీ-సిరీస్‌తో కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు










# రణ్‌వీర్ తదుపరి చిత్రంపై ఆసక్తి

'ధురంధర్ 2' బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. 7 రోజుల్లోనే రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ స్పై థ్రిల్లర్.. టూ థౌజండ్ క్రోర్ దిశగా దూసుకెళుతోంది. ఈ మూవీ గ్రాండ్ సక్సెస్ తర్వాత రణవీర్ సింగ్ తదుపరి ఏ మూవీ చేయబోతున్నాడన్న ఆసక్తి అందరిలో నెలకొంది. అయితే ధురంధర్ ఊహించని హిట్ తర్వాత పర్హాన్ అక్తర్‌కు హ్యాండిచ్చాడు గల్లీబాయ్. 'డాన్ 3' ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నాడు. అంతకు ముందు సౌత్ దర్శకులు ప్రశాంత్ వర్మ, బాసిల్ జోసెఫ్‌తో కొంత కాలం ట్రావెల్ చేసి.. వాళ్ల టైం, ఎనర్జీని వేస్ట్ చేయించి తర్వాత గుడ్ బై చెప్పిన ఎక్స్‌పీరియన్స్ ఈ హీరోది. బోయపాటి శీను, ఎస్ శంకర్ కూడా రణవీర్ సింగ్‌ను సెట్ చేసేందుకు ట్రై చేస్తున్నారట. కానీ రణవీర్ మాత్రం ఓ బాలీవుడ్ దర్శకుడికి కమిటయ్యాడని తెలుస్తోంది. రణవీర్ నెక్స్ట్ జాంబిస్ స్టోరీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. స్కామ్ 1992 అసిస్టెంట్ డైరెక్టర్, లూటేరే సిరీస్ తెరకెక్కించిన జై మెహతా ఈ సినిమాను దర్శకత్వం వహించబోతున్నట్లు తెలుస్తోంది. ప్రళయ్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్లు సమాచారం. లోకతో పాపులారిటీ సంపాదించుకున్న కళ్యాణి ప్రియదర్శన్.. రణవీర్‌తో స్క్రీన్ షేర్ చేసుకోబోతోందట. జులై లేదా ఆగస్టు నుంచి ఈ మూవీ సెట్స్ పైకి వెళ్లనుందని బీటౌన్ టాక్.




# ఉస్తాద్‌లో పవన్ కళ్యాణ్ ఎంట్రీ అదుర్స్

## ప్రేక్షకుల స్పందనపై హరీష్ కామెంట్స్

పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'సినిమాలో పవన్ ఎంట్రీ సీన్‌పై సోషల్ మీడియాలో వచ్చిన ట్రోల్స్‌పై హరీశ్ శంకర్ స్పందించారు. ఆయన జీప్‌లో నుంచి రెండుసార్లు దిగడం ఒకే సీన్‌లో చూపించారని కొందరు విమర్శించారు. దీనిపై హరీశ్ స్పందిస్తూ తనకు రెండు ఎంట్రీలు నచ్చాయని అందుకే పెట్టినట్లు తెలిపారు. కొన్నికొన్ని సన్నివేశాల్లో స్వేచ్ఛ తీసుకుంటా. ఉస్తాద్ భగత్ సింగ్‌లో పవన్ (ఖజీలిజీని ఐజీ÷ూజీని) ఫస్ట్ జీప్‌లో నుంచి దిగుతారు. ఆ సమయంలో ఒక బాడీ పడుతుంటే ఆయన దిగడం చూపించా. ఆ తర్వాత మళ్లీ జీప్ నుంచి జంప్ చేస్తూ కిందకు వస్తారు. ఇదేంటి రెండుసార్లు ఎలా దిగారని కొందరు అన్నారు. అలాంటివి పట్టించుకోను. నాకు రెండు షాట్లూ నచ్చాయి. నేను ఒక షాట్ తీశా. మాస్టర్ ఇంకోటి తీశారు. రెండూ బాగున్నాయి అనిపించింది. నచ్చాయి అంటే లాజిక్‌లను పట్టించుకోను. 'ధురంధర్ 2' కలెక్షన్స్ చూసి నాకు కూడా ఆనందంగానే ఉంది. మీరు గమనిస్తే.. నేను ఉస్తాద్‌లో చూపించిన దేశభక్తిని ఆదిత్యధర్ పూర్తిస్థాయిలో 'ధురంధర్ 2'లో చూపించారు. నా భావాలతో నాకు నచ్చిన సినిమా.. నా చిత్రం కంటే బాగా హిట్ అవుతోంది అన్నప్పుడు ఒకరకమైన ఆనందం ఉంటుంది కదా.. నేను ఇప్పుడు అదే సంతోషంలో ఉన్నాను. మనమందరం సినిమా లవర్స్. ఏ సినిమా విజయం సాధించినా ఆనందమే. ఇన్నేళ్ల నా కెరీర్‌లో చాలా తక్కువ సినిమాలు చేశాను. నేను తొమ్మిది సినిమాలు చేస్తే.. దాదాపు 10 చిత్రాలు క్యాన్సిల్ చేశా. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. స్క్రిప్ట్ కుదరకపోవడం, హీరో చివరి నిమిషంలో క్యాన్సిల్ చేయడం.. ఇలా ఎన్నో ప్రాజెక్ట్‌లు చేయలేకపోయా. ఎన్టీఆర్‌తో 'ఎంఎల్‌ఏ' చేద్దాం అనుకున్నా. కానీ, కుదర్లేదు. క్యాన్సిల్ అయిన ప్రాజెక్ట్‌లకు వర్క్ చేసి కూడా పట్టాలెక్కించలేకపోయా. ఇకనుంచి అలా జరగదు. చాలా కథలు రాసుకున్నా. వరుసగా తెరకెక్కిస్తాను.



# దురంధర్ ప్రచారంపై చర్యలు తప్పవు

## దర్శకుడు ఆదిత్య ధర్ హెచ్చరిక

దర్శకుడు ఆదిత్య ధర్ తన తాజా చిత్రం 'ధురంధర్: ది రివెంజ్' పై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారంపై స్పందించారు. నెట్టింట వైరల్ అవుతున్న ఒక మార్ఫింగ్ ఫోటోపై ఆయన స్పష్టతనిచ్చారు. అది సినిమాకు సంబంధించినది కాదంటూ పోస్ట్ పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా 'ధురంధర్2' చిత్రానికి లభిస్తోన్న ఆదరణ చూసి నా హృదయం ఆనందంతో ఉప్పొంగుతోంది. అయితే, కొంతమంది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ంఎ) ఉపయోగించి మా అధికారిక ప్రోమోలను మారుస్తూ తప్పుడు కథనాలను సృష్టిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. ముఖ్యంగా, ఈ చిత్రంలోని హంజా (జస్క్రీత్) పాత్ర తలపాగా ధరించి సిగరెట్ తాగుతున్నట్లు ఉన్న ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది పూర్తిగా అబద్ధం. మా సినిమాలో కానీ, మేము విడుదల చేసిన ఏ ఇతర అధికారిక వీడియోల్లో కానీ అలాంటి సీన్ లేదు. ఇది కేవలం ఉద్దేశపూర్వకంగా అలజడులు సృష్టించాలని కొందరు చేస్తోన్న పని. సిక్కులు అంటే నాకెంతో గౌరవం. ఈ చిత్రంలో ప్రతి పాత్రను ఎంతో బాధ్యతతో వారిపై గౌరవంతోనే చిత్రీకరించాం. ఏఐతో సృష్టించిన ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరుతున్నాను. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటాను అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా తెరకెక్కిన 'ధురంధర్ 2' మార్చి 19న విడుదలైంది. తొలిరోజు నుంచే వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఏడు రోజుల్లో రూ.1000కోట్ల క్లబ్‌లో చేరినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com